


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 9 నవంబర్ 2025

పేజీలు 11




- పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పూర్తి సహకారం
- కుప్పం నియోజకవర్గంలో 7 పరిశ్రమలకు సీఎం చేతుల మీదుగా వర్చువల్‌గా శంకుస్థాపన
- రూ.2,203 కోట్లతో కుప్పంలో ఏర్పాటు అవుతున్న పరిశ్రమలు
- 22,330 మందికి ఉద్యోగాలు
- త్వరలో రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు రానున్నట్టు వెల్లడించిన సీఎం చంద్రబాబు

## అన్ని రంగాల్లో..

# రాష్ట్రాభివృద్ధే లక్ష్యం

**కుప్పం, మేజర్‌న్యూస్:** అన్ని రంగాల్లోనూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు , పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు వివరించారు. అలాగే చిత్తూరు జిల్లాలో వెనుకబడిన కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. అమరావతి నుంచి వర్చువల్ విధానంలో కుప్పంలో 7 పరిశ్రమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్వీఎఫ్ సోయా, మదర్ డైరీ, ఇ-రాయస్ ఈవీ, అలీప్ పరిశ్రమలు కుప్పంలో రూ. 2,203 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. తద్వారా 22,330 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ఈ ఏడు సంస్థలకు 241 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. పరిశ్రమల శంకుస్థాపన సందర్భంగా స్థానిక ప్రజలు, పలు సంస్థల ప్రతినిధులతో ఆన్ లైన్ ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని, తన అధ్యక్షతన జరుగుతున్న రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన ఆమోదం ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

5లో..



8లో

## అంగరంగ వైభవంగా ఆది దంపతుల రథోత్సవం

- రథాన్ని లాగటానికి పోటీ పడ్డ భక్తులు
- కామదేను వాహనంలో భక్తులకు కనువిందు

## ఇద్దరు పిల్లలతో సహా మహిళ ఆత్మహత్య

వివరాలు 4లో

సూళ్లూరుపేట మండలంలోని గుమ్మడి గ్రామంలో శనివారం విషాదకర ఘటన వెలుగు చూసింది. ఓ వివాహిత ఇద్దరూ పిల్లలతో కలిసి గ్రామం శివారులో ఉన్న నేల బావిలో ఆత్మహత్య కు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.



## ఆపరేషన్ కగార్ తరహాలోనే

# ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని రక్త గాయం నుంచి పుట్టిన వృక్ష సంపదను కాపాడుకుందాం



4లో

ఎర్ర చందనం స్మగ్లింగ్‌లో నలుగురు కింగ్ పిన్స్‌ను గుర్తించాం

పత్రికా సమావేశంలో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## మామండూరు జలపాతం

# ఎంత హాయిగా ఉందో..!

5లో..



కమాండోగా శేషాచలం అడవిలో సందడి చేసిన పవన్ కళ్యాణ్...

మంగళంలోని ఎర్ర చందనం గోడౌన్‌ను పరిశీలించిన పవన్ కళ్యాణ్




**తిరుపతి, మేజర్ న్యూస్**

డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ కమాండోలా మారారు. తిరుపతికి సమీపంలోని మామండూరు సమీపంలోని అతిథి గృహాల సముదాయాన్ని పరిశీలించారు. ఆ ప్రదేశంలో మొక్కలు నాటారు. ఒక రోజు పర్యటన కోసం ఆయన శనివారం తిరుపతికి చేరుకున్నారు. శేషాచలం ప్రకృతి రమణీయతను డిప్యూటీ సీఎం, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆస్వాదించారు.

# సీతమ్మ ట్రస్ట్ వ్యవహారంలో టీజీ వెంకటేష్ జోక్యం తగదు..

**న్యాయవివాదాలు సృష్టించి బెదిరిస్తున్నారు ● కన్యకా పరమేశ్వరి ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు ఆరోపణ**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** పంగులూరి సీతమ్మ ట్రస్ట్ వ్యవహారాల్లో ఆర్యవైశ్యుల సంఘం నాయకుడు కర్నూలు మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ జోక్యం చేసుకొని న్యాయవివాదాలు సృష్టించి బెదిరింపులకు పాల్పడుతున్నారని తిరుపతి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షుడు పామిడి సత్యనారాయణ శెట్టి ఆరోపించారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సీతమ్మ నగర్ భూములపై పూర్తిస్థాయి హక్కులు సీతమ్మ ట్రస్ట్ కే ఉన్నాయన్నారు సుదీర్ఘ పోరాటం చేసి సుప్రీంకోర్టులో కేసు గెలిచామని, అయితే టీజీ వెంకటేష్ తనకు తాను ఒక సంస్థను సృష్టించుకుని తన రాజకీయ పలుకుబడితో సంబంధిత అధికారులపై ఒత్తిడి తెచ్చి తిరుపతి ఆర్యవైశ్యులపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయవివాదాలు సృష్టించి అక్రమ కేసులు పెట్టించి బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు 42 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ట్రస్టు భూములను ఆర్యవైశ్యులతో ధర్మకర్తల మండలి ఏర్పాటు చేసి వీలునామా రాసి రిజిస్టర్ చేయించి సీతమ్మ భూముల పరిరక్షణకు ఆలయ ధర్మకర్తలను నియమించిందని సీతమ్మ నగర్ లో దాత సీతమ్మ చిత్రపటాన్ని కాదని తన తల్లి ఫోటోలు పెట్టుకోవడం టీజీ వెంకటేష్ వైఖరికి నిదర్శనం అని అన్నారు.సీతమ్మ నగర్ భూములను కౌలుకు ఇచ్చే హక్కు కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షుడికి మాత్రమే ఉంటుందని తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న మూడు రోజులకే వెంకటేష్ తనను కర్నూలుకు పిలిపించుకొని సీతమ్మ నగర్ భూములను కౌలుకు కేటాయించమని అడిగారని,ఈ నేపథ్యంలో వయోభారంలో వయోభారంతో మానసిక జబ్బుతో బాధపడుతున్న ఆలయ మాజీ అధ్యక్షుడు వద్ద సంతకాలు చేయించి రిజిస్టర్ చేయించారని ఆయన ఆరోపించారు ఆ డాక్యుమెంట్ను అడ్డుపెట్టుకొని ట్రస్ట్ భూముల వద్ద కర్నూలుకు చెందిన తన అనుచరుడు రామచంద్రనాయక్ ను సెక్యూరిటీగా నియమించి అతని ద్వారా బెదిరింపులకు దిగి అట్రాసిటీ కేసులు బనాయించి తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు.సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వెంకటేష్ ఆగడాలను అడ్డుకొని తమకు న్యాయం చేయాలని పామిడి సత్యనారాయణ శెట్టి అభ్యర్థించారు.

## పారిశుధ్యానికి మొదటి ప్రాధాన్యత

**- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**






**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు అయిన త్రాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యనికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు చెప్పారు. ఇప్పటికే ఉన్న కార్మికులతో పాటు బయట నుంచి తీసుకువచ్చి మూడు షిఫ్టులలో పారిశుధ్యం చేపడు తున్నట్లు చెప్పారు. ఏ విధంగా ఎక్కడా వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటూ ఉన్నామని చెప్పారు. ఇందులో భాగంగా శనివారం బస్టాండ్ ఆవరణ మొత్తం ప్రత్యేక డ్రైవ్ తో పారిశుధ్య పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు. చెత్త సేకరణకు ఇప్పటికే ఆటోలను పెట్టి ఇంటి వద్దకే వచ్చి తీసుకొని పోయే విధంగా చేపట్టమన్నారు. జనం చెత్తను బయట పోయకుండా ఆటోలకు అందించాలని కోరారు. అదేవిధంగా ఇంటి పన్ను, కొళాయి పన్ను ఇతర పన్నులను సకాలంలో మున్సిపాలిటీకి చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## చింతలపాలెం చలపతి నాయుడుకు ఎమ్మెల్యే బొజ్జల శ్రద్ధాంజలి



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం చింతలపాలెం గ్రామం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు చలపతి నాయుడు మరణించడం జరిగింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చలపతి నాయుడు మరణం తెలుగు దేశం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్** కర్ణాటకలోని కిట్టూర్ రాణి చెన్నమ్మ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ ఆరవ తరగతి బాలికల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో ఫిబ్రవరి 1 నుంచి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ ప్రవేశ పరీక్షలకు 2014 నుంచి 16 మధ్యలో జన్మించిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ప్రవేశ పరీక్షలు 300 మార్కులు ఉంటాయని, ఇందులో మేథమెటిక్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ప్రొఫిషియెన్సీ టెస్ట్, జనరల్ నాలెడ్జ్, మెంటల్ ఎబిలిటీ సబ్జెక్టులపై నుంచి ప్రశ్నలు వస్తాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు వరదరాజ నగర్ లోని విశ్వం సైనిక్ పోటీ పరీక్షల సమాచార కేంద్రం, లేదా 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## రాయలచెరువు బాధితులకు తక్షణం పరిహారం, సహాయం అందించాలి

**- సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం**





**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కెవిపురం మండలం రాయలచెరువు బాధితులను ప్రభుత్వం సహాయం అందించాలని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ రుద్రపాకు శ్రీనివాసులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాయల చెరువు నిండు బాధితులను ప్రభుత్వం అన్ని రకాల సహాయం అందించాలని కోరారు. పాతపాలెం, కళాతూరు ఎస్సీ కాలనీ పాతపాల అరుంధతి వాడ లో ఉన్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అయ్యారని, పశువులు, గొర్రెలు, మేకలు మూగజీవాలను ఆ ప్రాంత ప్రజలు కోల్పోయారని తెలిపారు. రైతులు పంటలు, వారి పొలాలు వందలు ఎకరాలు నీటి మునగడం, ఇసుక దెబ్బలు వేరుకపోవడం జరిగింది. రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలని కోరారు.

# కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన



**కార్వేటినగరం, మేజర్న్యూస్:** కార్వేటినగరం మండలం సీడీ కండ్రిగ, టి కె యం పేట ఈ రెండు గ్రామ పంచాయతిలో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరించిన పంచాయతీరాజ్ విభాగ కమిటీ అధ్యక్షుడు అక్కుల గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్వేటి నగరం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ కసరత్తులను అడ్డుకొనడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని అక్కులగోపి అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని సిడి కండ్రిగ, టికెయం పేట పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎంపీపీ లతా బాలాజీ, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఇన్చార్జి కృపా లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామలలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు పరచడానికి కోటి సంతకాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగమ్మ ఎంపీటీసీ దివ్య , మహేష్, రంగయ్య, రాజారామ్, కుప్పరెడ్డి, మురళి వెంకటేష్ సుబ్రమణ్యం, నరసింహులు, స్థానిక నేతలు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న డిప్యూటీ సీఎం



**రేణిగుంట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్. వీటికి రేణిగుంట విమానాశ్రయంలో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఎస్పి. సుబ్బరాయుడు, తిరుపతి, ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన రేణిగుంట మండలం మామందూరుకు బయల్దేరి వెళ్ళారు.

## భూక్యా శివనాయక్‌కు డాక్టరేట్ ప్రధానం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జాతి సేవే మానవసేవ అనే నినాదంతో పరమ భక్తుడైన హథీరాం బావాజీ మఠం పరిరక్షణలో నిరంతర కృషి చేయడంతో పాటు కరోనా సమయంలో సేవలందించిన భూక్యా శివ నాయక్ కు డాక్టరేట్ లభించింది. ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ బెంగళూరులోని భారత వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు శనివారం జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి, మతం భేదం లేకుండా మానవతా దృక్పథంతో అందరికీ సేవలందించా నన్నారు. భక్తి మార్గాన్ని భావితరాలకు చూపుతూ తానందించిన సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు.



### నీటిని వృధా చేయకుండా

# పొదుపు చేయాలి

**- ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెడ్ సి మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్ లో శనివారం ప్రీ-ప్రైమరీ బ్లాక్లో రైనీ డే ఆక్టివిటీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి మధుసూదన్ రెడ్డి , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వర్షపు నీటి ప్రాధాన్యతను పిల్లలకు వివరించారు. నీటిని వృధా చేయకుండా పొదుపు చేసి, భావితరాలు కోసం సంరక్షించుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైనీ డేకి సంబంధించిన చిత్రపటాలు, నమూనాలు తీసుకువచ్చి ప్రదర్శించారు. పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రైన్ వాటర్ ప్రాంతంలో విద్యార్థులు రైన్ కోట్స్ ధరించి ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భాజపా జిల్లా అధ్యక్షుని కలిసిన పలువురు నేతలు



**చిట్టమూరు మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ను ఆ పార్టీ నాయకులు తుమ్మగుంట భాస్కర్ కలిసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం తిరుపతి జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వంగా కలిసి సామంచి శ్రీనివాస్ కు పుష్పగుచ్చం అందజేసి, శాలువాలతో సన్మానించామ న్నారు. ఆయన వెంట భాజపా నాయకులు,మల్లాం స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పర్రి బుజ్జయ్య ఉన్నారు. అలాగే శ్రీనివాస్‌ను ఆ పార్టీ మండల ముఖ్య నాయకులు పలువురు మండల మాజీ అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కలిసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం తిరుపతి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తో మండలంలోని రాజకీయ పరిస్థితులు,పార్టీ నిర్మాణం, తదితర ముఖ్యమైన అంశాలపై చర్చించినట్లు కూడా ప్రకటనలో పేర్కొన్నారు. శరత్ రెడ్డితో పాటు సీనియర్ నాయకులు ముద్దురెడ్డి వెంకటసుబ్బారెడ్డి,సుంకర రమణయ్య,పల్లం వెంకటయ్య, సుంకర అల్లెయ్య,అంజూరు అంకయ్య ఉన్నారు.



# వైద్య విద్యలో బంగారు పతకం అందుకున్న జస్వంత్

**– పలువురి అభినందనలు**



**గూడూరు, మేజర్‌న్యూస్:** పాండిచ్చేరిలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో వైద్య విద్య అభ్యసిస్తున్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కుమారుడు పాశం జస్వంత్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించారు. యూనివర్సిటీలో వైద్య విద్య పోస్ట్ గ్రాడ్యుయేసన్(జనరల్ మెడిసిన్) అభ్యసిస్తున్న జస్వంత్ కుమార్ యూనివర్సిటీ టాపర్‌గా నిలిచారు. దీంతో యూనివర్సిటీ టాపర్‌కు అందించే గోల్డ్ మెడల్‌ను ఆయన సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాశం సునీల్ కుమార్ అభిమానులు జస్వంత్ కుమార్‌కు శుభాకాంక్షలు చెప్తున్నారు.

# తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** గురుకుల పాఠశాల నుంచి వెళ్లి పోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించినట్లు చిల్లకూరు ఎస్ఐ సురేస్‌బాబు తెలిపారు. శుక్రవారం గురుకుల పాఠశాల నుంచి ఇంటర్ చదువుతున్న దాసరి హరినాథ్ వెళ్లిపోయినట్లు ఫిర్యాదు అందిందన్నారు. కళాశాల ప్రన్సిపల్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి తప్పి పోయిన బాలుడిని గుర్తించి అబ్బాయి తండ్రికి అప్పగించినట్లు తెలిపారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**చిట్టమూరు మేజర్ న్యూస్:** మండలంలోని కలుగుర్తిపాడు అటవీ ప్రాంతంలో శుక్రవారం రాత్రి పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. 8 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుండి 31వేల నగదు,2కార్లు,9మోటార్ బైకులను స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చిన్న బలరామయ్య తెలిపారు.

# యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** ఓలూరు రాయలచెరువుకు గండి పడడం కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేశామని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలోని కెవిబి పురం మండలం, పాతపాలెం వద్ద వున్న ఓలూరు రాయల చెరువుకు గండి పడడంతో కెవిబిపురం 33/11కెవి సబ్ స్టేషన్ నీట మునిగిందని, తద్వారా కలత్తూరు, ఎస్ఎల్ పురం, పిసికె పురం, రంగయ్య గుంట, రాజులకండ్రిగ, కొటాల మిట్ట తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. వరద కారణంగా 223 విద్యుత్ స్తంభాలు, 78 ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతినడంతో 2,093 (గృహ, వ్యవసాయ, తాగునీటి సరఫరా) సర్వీసులకు సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో వరద ప్రభావం తగ్గిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను చేపట్టామని తెలిపారు. శుక్రవారం రాత్రి సమయానికి 89 విద్యుత్ స్తంభాలు, 78 ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతు పనులను పూర్తి చేయడం ద్వారా 1,353 సర్వీసులకు సరఫరాను పునరుద్ధరించామని, మిగిలిన సర్వీసులకు శనివారం సరఫరా పునరుద్ధరణ పనులను పూర్తి చేశామని వివరించారు. సరఫరాను పునరుద్ధరించేందుకు గత మూడు రోజులుగా నిర్విరామంగా కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయవచ్చని, అదేవిధంగా వాట్సప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

# నాటు సారా స్వాధీనం అరెస్ట్

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండలంలోని గోపిశెట్టిపల్లి దళితులకు చెందిన కార్తిక్ తన ఇంటిలో నాటు సారా విక్రయిస్తున్న సమాచారం అందడంతో ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి సారా స్వాధీనం చేసుకుని నిందితురాలని అరెస్ట్ చేసి కోర్టు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ గోవింద్ స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

# 3 టిఎంసిలు కేటాయించండి : ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ (ఐఎబి)కి వినతి

## - ఎమ్మెల్సీ బల్లి



**గూడూరు, మేజర్‌న్యూస్:** తాగు సాగు నీటి అవసరాలు తీర్చేందుకు గూడూరు డివిజన్‌కు 3 టిఎంసిల కండలేరు జలాలు కేటాయించాలని ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్‌చక్రవర్తి విజ్ఞప్తి చేశారు. శనివారం ఉమ్మడి నెల్లూరు జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ, నెల్లూరు జిల్లా ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ సమీక్షా సమావేశంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ గూడూరు, రాపూరు, పొదలకూరు, వెంకటగిరి, సూళ్లూరు పేట, శ్రీకాళహస్తి, తిరుపతి పట్టణముల తాగు నీటి అవసరములకు, స్థానిక చెరువులు, పాడి పశువుల నీటి అవసరాలకు గత ఐఏబీ సమావేశంలో 2 టీఎంసీలు నీటిని విడుదలకు ఇరిగేషన్ శాఖ ప్రతిపాదించారని అయితే పెరుగుతున్న అవసరాల దృష్ట్యా ఈ ఐఏబీ సమావేశంలో ఎమ్మెల్సీ 3 టీఎంసీల నీటి విడుదలకు ప్రతిపాదించారు. తిరుపతి, తిరుమల నీటి అవసరాలు, తిరుపతి జిల్లా సాగు, తాగునీరు అవసరాల గురించి వివరించారు. అదే విధంగా పాత జిల్లా పరిషత్ కార్యాలయానికి ఉన్న నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేరును యధావిధిగా నూతన జిల్లా పరిషత్ కార్యాలయానికి కూడా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో జరిగిన నెల్లూరు జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో కూడా ఈ అంశం ప్రతిపాదించి ఆమోదించారని ఎమ్మెల్సీ గుర్తుచేశారు. కాలయాపన లేకుండా నూతన జిల్లా పరిషత్ కార్యాలయానికి నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేరును యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు దీనిపై సానుకూలంగా స్పందించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారున్నారు.

# కమనీయంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాలెం గమళ్లపాలెంలో వాకాడు మండలం బాలిరెడ్డి పాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ థార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మాసం మాసం శ్రీవారి కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ, లావణ్య, మధు కిరణ్ రెడ్డి ల కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు కళ్యాణ మహోత్సవాన్ని శ్రీ వైఖానస ఆగమోక్తంగా జరిపించారు.పూజా కర్తలుగా కొమారి శివశంకర్,శిరీష దంపతులు వ్యవహరించారు. చిన్నారులు తనీషా, తన్విషల నృత్య ప్రదర్శన,వినోద్ కుమార్ భక్తి సంకీర్తనలు,లేబూరు సాయి బృందం నాదస్వర కచేరి అలరించాయి.కార్యక్రమంలో అరసి నరేష్ శర్మ,కోన సాయిబాబా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అశేషంగా విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు, కళ్యాణ తలంబ్రాలను పంచిపెట్టారు.

# పాఠశాలలను విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు కాందాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాజులు కండ్రిగలోని ప్రాథమిక పాఠశాల, తొట్టంబేడు మండలంలోని ప్రాథమిక పాఠశాల, చోడవరం హరిజనవాడ గుండెలుగుంట హైస్కూల్ మధ్యాహ్నం తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పది పరీక్షలపై అవగాహన కల్పించారు. 10 పరీక్ష ఫలితాలపై సమీక్షించారు. పదవ తరగతిలో పిల్లలందరూ మంచి మార్కులతో పాస్ అయ్యేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పిల్లలకు సిలబస్ ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేసి పిల్లలతో కలిసి ఆయన భోంచేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇందులో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి సుధాకర్ నాయుడు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మాస్టర్ స్కూల్ విద్యార్థులు




**సత్యవేడు మేజర్ న్యూస్:** కర్ణాటక రాష్ట్రం మైసూరు చాముండి విహార్ స్టేడియంలో జరిగిన జాతీయ కరాటే చాంపియన్షిప్ పోటీల్లో తిరుపతి జిల్లా సత్యవేడు మాస్టర్ స్కూల్ విద్యార్థులు ఇద్దరూ గోల్డ్ మెడల్ సాధించగా చెన్నై ఓజు కేఎస్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో మరో విద్యార్థి సిల్వర్ ఇంకొకరు బ్రాంచ్ మెడల్ సాధించారు.కరాటే కట్ట, కుముతే విభాగాల పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన వారిలో జిబి.లక్షిక,మహమ్మద్‌ఆరిఫ్ బాబా ఉన్నట్టు స్థానిక కరాటే అకాడమీ మాస్టర్ భువనేశ్వర్ పేర్కొన్నారు. దీంతోపాటు సిల్వర్ మెడల్ దేశిక్ చరణ్ బ్రాంచ్ మెడల్ రోహన్ సాధించడం జరిగింది. ఈ నేపథ్యంలో గోల్డ్ మెడల్ అందుకున్న మాస్టర్ స్కూలు విద్యార్థులను సంబంధిత ఉపాధ్యాయుల బృందం శనివారం అభినందించింది. కార్యక్రమంలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ సేఫ్ చైర్మన్ రవినాయుడు,డీసీస్ నాయుడు,డియస్ డిఒ శశిధర్,వెంకటేష్ తదితరులు గోల్డ్ మెడల్ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ స్కూల్ ఉపాధ్యాయులు స్టాన్ లేసార్, అనిత, రోస్లిన్, భానుప్రియ,అమరావతి పాల్గొన్నారు.

# నాయుడుపేటలో నేడు విద్యుత్ అంతరాయం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ నాయుడుపేట పట్టణ ఏఈ ఈ ఎన్ శివ శంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.నాయుడుపేట పట్టణంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్ నుండి వెళ్లే 11 కెవి సప్తగిరి ఫీడర్ కండక్టర్ వైరు డ్యామేజ్ కారణంగా నూతన కండక్టర్ వైర్ మార్చుటకు, పట్టణంలోని సబ్‌స్టేషన్ నుండి వెళ్లే అన్ని 11కేవీ ఫీడర్ల లో అత్యవసర మరమ్మత్తుల చేసేందుకు ఉదయం 09 :00 గంటల నుండి 2:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని తెలియజేశారు.నాయుడుపేట పట్టణం లోని లోతువానిగుంట,ఎల్ఐసాగరం, బీడీ కాలనీ,భూపయ్య కాలనీ,అగ్రహార పేట,పిచ్చిరెడ్డి తోపు,అమరా గార్డెన్,చంద్రమౌళి నగర్,పిచ్చిరెడ్డి తోపు,విజయ గణపతి టెంపుల్, టీచర్స్ కాలనీ, బాలాజీ గార్డెన్,గాంధీ మందిరం, జైహింద్,పొగ గొట్టం,గరిడి వీధి,కోళ్ల ఫారం ఆవని హోమ్స్,కాళహస్తి బైపాస్ రోడ్,హెచ్ పి పెట్రోల్ బంక్ ,రాజగోపాల పురం,శ్రీరామ్ నగర్,అశోక్ నగర్, విన్నమాల గేట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. పట్టణ ప్రజలు,విద్యుత్ వినియోగదారులు తమ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# నిర్లక్ష్య ఉపాధ్యాయుడు సస్పెన్షన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలంలోని ఎంపీపీఎస్ ఆముదూరు పాఠశాలకు మద్యం తాగి వచ్చి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసిన ఉపాధ్యాయుడు నాగరాజును సస్పెండ్ చేసినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏర్పేడు మండలంలోని ఎంపీపీఎస్ ఆముదురు పాఠశాలలోని ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్లడంతో ఎంఈఓ ఆదేశాల మేరకు పల్లం హరిజనవాడు పాఠశాలలో పనిచేస్తున్న సి.నాగరాజును తాత్కాలిక డిప్యూటేషన్ మీద ఆదమూరు పాఠశాలకు పంపినట్లు తెలిపారు. ఆ ఉపాధ్యాయుడు ప్రతిరోజూ మద్యంతాగి పాఠశాలకు హాజరుకావడమే కాక పాఠశాల ప్రాంగణంలో పడిపోవడం, తరగతి గదిలోని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసిన సంఘటనలు జరిగాయన్నారు. ఈ మేరకు గ్రామస్తులు, మండల విద్యాశాఖ అధికారులు సమర్పించిన నివేదిక ద్వారా సంఘటన నిర్ధారించి ఉపాధ్యాయుడను విధులనుంచి సస్పెండ్ చేసామన్నారు.

**బహిరంగ వేలం ప్రకటన**

**శ్రీ శివషణ్ముగ సుందర వినాయక స్వామి దేవస్థానము బజారు వీధి చిత్తూరు**

డోర్ నెం: 11/236 పొడవు 30 అడుగులు, వెడల్పు 20 అడుగులు. గాండ్ల వీధి షాప్‌లకు చిత్తూరు 10- 11- 2025 సోమవారం ఉదయం 11 గంటలకు దేవస్థానం వద్ద దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలంపాట జరుగును.

## నియోజకవర్గంలో రెవెన్యూ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సమస్యలు పరిష్కరించండి : ఎమ్మెల్యే వినతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో అటవీశాఖ సమీక్ష సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, అటవీశాఖమంత్రి పవన్‌కళ్యాణ్‌కి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అటవీ శాఖకు సంబంధించి పలు భూ సమస్యలు, అభ్యర్థనలు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ప్రధానంగా రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలకు సంబంధించిన సమస్యలను గ్రామాలు వారిగా వివరించారు. వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఉన్నారు.



## వరద ప్రభావిత గ్రామాల్లో తిరుపతి ఎంపీ పర్యటన





**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం ఓలూరు రాయల చెరువు తెగిపోవడంతో కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి శనివారం వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి కష్టనష్టాలను తెలుసుకున్నారు. అక్కడి హృదయ విధారక దృశ్యాలని చూసి చలించిన ఎంపీ గ్రామస్థులకు ధైర్యం చెప్పారు. అత్యవసర సహాయక చర్యల కోసం ఇప్పటికే ఎంపీ నిధుల నుంచి రూ.20లక్షల అందించిన విషయాన్ని గుర్తుచేశారు. గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించిన ఎంపీ, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరద ప్రభావిత గ్రామాలలో ప్రతి కుటుంబానికి రూ.5లక్షల నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా పరిహారం ప్రకటించి తప్పించుకోవాలనే ప్రయత్నం చేస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా భక్త కనకదాస జయంతి ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు భక్త కనక దాస 538వ జయంతి ఉత్సవాలు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి



పవన్‌కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని భక్త కనక దాస చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ భక్త కనక దాసు కవి, గాయకుడు, రచయిత, తత్వవేత్త, సంఘ సంస్కర్తగా పలు రూపాల్లో సంఘ సేస్తూ సంఘంలో నెలకొన్న అనేక దురాచారాలను దూరం చేయడానికి కృషి చేశారని వారి సేవలను గుర్తు చేశారు. కనక దాసు ఆలోచనలు, వారి ఆశయాలను నేటి తరం గుర్తించి, గౌరవించి పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ యస్ వెంకటేశ్వర్ ఆదేశాలతో బిసి సంక్షేమ అధికారి యం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రెడ్డెప్ప, రామచంద్రయ్య, వెంకటప్ప, గుండ్లూరు శ్రీనివాసులు, రఘురామ్. తిరుపతి సహాయ బీసీ సంక్షేమ అధికారిణి డి.జ్యోత్స్న, వసతి గృహ సంక్షేమ అధికారులు, జిల్లా అన్ని శాఖల అధికారులు, తిరుపతి జిల్లా కురుబ సామాజిక వర్గ నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## ఆపరేషన్ కగార్ తరహాలోనే ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

**కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని రక్త గాయం నుంచి పుట్టిన వృక్ష సంపదను కాపాడుకుందాం**

**ఎర్ర చందనం స్మగ్లింగ్‌లో నలుగురు కింగ్ పిన్స్‌ను గుర్తించాం**

**పత్రికా సమావేశంలో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అనేది శేషాచలం అడవుల్లో తప్ప ప్రపంచంలోనే ఎక్కడా దొరకని అపురూపమైన అటవీ సంపద. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి గాయం అయినప్పుడు ఆయన రక్తంతో ఉద్భవించిన వృక్షంగా ఎర్రచందనాన్ని పురాణాలు చెబుతాయి. అందుకే ఈ అపురూప సంపద శేషాచలంలో తప్ప మరెక్కడా ఇంత నాణ్యతతో ఉండదు. ఇది హిందువుల మనోభావాలతో, వారి నమ్మకాలతో ముడిపడి ఉన్న గొప్ప మహా వృక్ష సంపద. దీన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి' అని ఉప ముఖ్యమంత్రి అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం, ముందున్న అవకాశాలు, అవరోధాలు చర్చించేందుకు పవన్ కళ్యాణ్ ఐదు జిల్లాల ఎస్పీలు, రెడ్ శాండర్స్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు, అటవీ అధికారులతో శనివారం తిరుపతి కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశం తర్వాత పవన్‌కళ్యాణ్ విలేకరులతో మాట్లాడుతూ "సిద్ధాంతపర మైన భావజాలం ఉన్న వామపక్ష వాద తీవ్రవాదాన్ని దేశ శ్రేయస్సు దృష్ట్యా "ఆపరేషన్ కగార్" పేరుతో కేంద్ర ప్రభుత్వం తుడిచిపెట్టేయాలని భావిస్తోంది. ఎర్రచందనం అక్రమ రవాణా చేసేవారు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలి. లేకుంటే మేంకూడా ప్రత్యేక ఆపరేషన్ ద్వారా వచ్చే ఏడాదికాలంలోనే ఎర్రచందనంస్మగ్లర్లు లేకుండా చేస్తామన్నారు.

**కేంద్రం సహకారంతో మన సంపద మనకు వస్తోంది...** నేను అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత నేపాల్‌లో ఉన్న వేలకోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలను దేశ ఒప్పంద సహకారంతో వెనక్కు తీసుకురాగలిగాం అలాంటిది రాష్ట్రాల మధ్య ఒప్పందం లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సంపదను ఇతర రాష్ట్రాల అధికారులు పట్టుకొని అక్కడే వేలం వేసుకుంటున్నారు. దీనిపై నేను కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేంద్రయాదవ్‌తో మాట్లాడి శేషాచలం నుంచి అక్రమంగా రవాణా అవుతున్న ఎర్రచందనం దేశంలో ఏ రాష్ట్రంలో దొరికిన తిరిగి ఆంధ్రప్రదేశ్ కే దక్కేలా ప్రత్యేకమైన ఆదేశాలు జారీ అయ్యేలా చేశాను. దీంతో ఇటీవల గుజరాత్, ఢిల్లీ హర్యానా, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో దొరికిన సుమారు రూ.20 నుంచి రూ.25కోట్ల విలువ చేసే ఎర్రచందనం తిరిగి రాష్ట్రానికి తీసుకుని వచ్చాం. కేంద్రం సహకారంతో మన రాష్ట్ర సంపద మళ్ళీ మనకు వచ్చినట్లయింది.

**నలుగురు కింగ్ పిన్స్‌ను గుర్తించాం...** ఎర్రచందనం అక్రమ రవాణాలో ఆరితేరిన నలుగురు కింగ్ పిన్స్‌ను ప్రత్యేకంగా గుర్తించాం. వారిని ప్రత్యేక వ్యూహంతో పట్టుకుంటాం. కడపలో కొన్ని ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమ రవాణా అధికంగా జరుగుతోంది. ఇతర రాష్ట్రాల నుంచి కొందరు ఎర్రచందనం నరకడానికి వస్తున్నారు. వారికి ఉపాధి లేకపోతే స్థానికంగా ఉండే అధికారులను కలవాలి. దీనికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం. ఉపాధి కోసం శేషాచలంలోని విలువైన ఎర్రచందనం చెట్లను నరికితే సహించేది లేదు. ఈ సమావేశంలో అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, పీసీసీఎఫ్ చలపతిరావు, తిరుమల అటవీరేంజ్ చీఫ్ కన్జర్వేటర్ సెల్వం, డిఎఫ్ఒ రవిశంకర్ శర్మ, తిరుపతి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలతో సహా మహిళ ఆత్మహత్య

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:**

మండల కేంద్రంలోని గుమ్మడి గ్రామంలో శనివారం విషాదకర ఘటన వెలుగు చూసింది స్థానికుల వివరాలు మేరకు ఓ వివాహిత ఇద్దరూ పిల్లలతో కలిసి గ్రామం శివారులో ఉన్న నేల బావిలో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదశాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట ఎస్సై వి.బ్రహ్మానాయుడు తన సిబ్బందితో పుటాహుటిన అక్కడికి చేరుకొని గజ ఈత గాళ్ళతో ముగ్గురిని బావిలో నుండి వెలికి తీశారు. మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు గ్రామస్తులను విచారించి ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.







## నేడు కోటి సంతకాల సేకరణ, రచ్చబండ




**తడ, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నేడు ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తడ మండలం పరిధిలోని కాదలూరు గ్రామంలో, అదేవిదంగా ఉదయం 11 తడ మండలం తడ కండ్రిగ పంచాయతీ నందు గుమ్మిడిపూడి కాలనీ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం జరుగుతుందంటు తరువాత ఇంటింటికి వెళ్లి కోటి సంతకాల సేకరణలో భాగంగా సంతకాలు సేకరించడం జరుగుతుంది పై రెండు కార్యక్రమాలకు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజక వర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య పాల్గొనడం జరుగుతుంది కావున తడ మండలంలోని వైస్సార్సీపీ రాష్ట్ర, జిల్లా, తడ మండలం అనుబంధ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి సైనికులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తడ మండల అధ్యక్షుడు, తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం కోరారు.

# అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధే లక్ష్యం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గానికి రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8సంస్థలు రాబోతు న్నాయని, వీటి రాకతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 43 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాయలసీమ జిల్లాల్లో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నట్టు సీఎం చెప్పారు. స్థానికంగా ఉన్న యువతకు స్కిల్ డెవలప్మెంట్ కల్పించే లా హిందాల్కో సంస్థ యూనిట్‌ను ఏర్పాటు చేయనుందని సీఎం తెలిపారు. రూ.586 కోట్లతో శిక్షణా టెక్నికల్ శిక్షణా కేంద్రాన్ని హిందాల్కో నెలకొల్పనుంది. రూ. 290 కోట్ల వ్యయంతో సమీకృత డెయిరీ, పశుమేత ప్లాంట్ ను శ్రీజా డెయిరీ సంస్థ ఏర్పాటు చేయనుందని.. తద్వారా స్థానిక మహిళలకు, పాడి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. డెయిరీ ప్రోటీన్ తయారీ కోసం ఏస్ ఇంటర్నేషనల్ రూ.525 కోట్ల పెట్టుబడిని పెట్టనుందని వెల్లడించారు. ఇక స్థానికంగా 2లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించేలా ఎస్వీఎఫ్ సోయాసంస్థ రూ.373 కోట్ల వ్యయంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. పండ్లు ఉత్పత్తి చేస్తున్న రైతులకు ప్రయోజనం కల్పించేందుకు మదర్ డైరీ సంస్థ రూ.260 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. జ్యూస్, జామ్, పల్ప్ యూనిట్ ను మదర్ డైరీ ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. ఎలక్ట్రిక్ ఆటోలు, ద్విచక్ర వాహ నాలు తయారీ సంస్థ ఇ-రాయస్ ఈవీ అడ్వాన్స్ ఎలక్ట్రిక్ వెహికిల్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేస్తోందని రూ.200 కోట్లతో ప్లాంట్‌ప్రారంభం కానుందన్నారు. గ్రీన్ మొబిలిటి కి కేంద్రంగా కుప్పం మారుతుందన్నారు. స్వయం సహాయసంఘాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తల కు ఉపకరించేలా రూ.27కోట్లతో పారిశ్రామిక పార్కును అలీప్ సంస్థ ఏర్పాటు చేయనుంద న్నారు. 40వేల చదరపు అడగుల విస్తీర్ణం లో నిర్మించే ఈ మహిళా శక్తి భవన్‌లో 4వేల మంది మహిళలకు ఉపాధి, శిక్షణ అవకాశాలు కలుగుతాయన్నారు.



**మంచి పబ్లిక్ పాలసీలు చరిత్రను తిరగరాస్తాయి...** కుప్పం నియోజక వర్గానికి చెందిన ప్రజలతో సీఎం మాట్లా డుతూ ప్రతి మహిళ, ప్రతి యువత ఒక పారిశ్రామికవేత్త కావాలి. పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చారన్నది ముఖ్యం కాదు. ఉన్నత విద్య ద్వారానే ప్రయోజకత్వం వస్తుంది. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వన్ ఫ్యామిలి -వన్ ఎంటర్ ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణులు అనే పాలసీలు చరిత్రను తిరగరాస్తాయి. ప్రతి పరిశ్రమా సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవాలి. 100శాతం సౌరవిద్యుత్ వినియోగించుకునే నియోజక వర్గంగా కుప్పాన్ని తయారు చేస్తున్నాం. తమిళనాడు, కర్ణాటకలకు అనుసంధానంగా ఉన్న కుప్పానికి అభివృద్ధి అవకాశాలు ఉన్నాయి. కుప్పం నుంచి వివిధ ప్రాంతాలను అనుసంధానం చేసేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. ఎయిర్ కనెక్టివిటీ పెంచుతాం. అలాగే బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, లాజిస్టిక్స్, ఫుట్ వేర్, ఇన్నోవేషన్ హబ్‌గా కుప్పం రూపు దిద్దుకోనుంది. స్థానికంగా ఉన్న వనరులను వినియోగించుకునే అవకాశాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నానని సీఎం అన్నారు.

**సంక్షేమానికి అధిక ప్రాధాన్యత...** కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌ను అమలు చేశాం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచాం. రైతులంతా ప్రకృతి వ్యవ సాయం వైపు దృష్టి సారించాలి. హంద్రీ నీవా ద్వారా నీటి ని కుప్పం వరకు తీసుకువచ్చి అందరి కలను నిజం చేసి చూపించాం. భవిష్యత్‌లో కుప్పానికి తాగు, సాగు నీటి సమస్య ఉండదు. మనం తీసుకునే ఆహారం, ఆలోచన విధానంపైనే మనఆరోగ్యం ఆధారపడి ఉంటుం ది. ఇప్పటికే టాటా సంజీవని ద్వారా 57,545 ఆరోగ్య సేవలు అందించాం. కుప్పంపరిధిలో400ఇ-సైకిళ్లను స్వయం సహాయ సంఘాలకు చెందిన సభ్యులకు ఇచ్చాం. స్వర్ణకుప్పం సాధనలో భాగంగా చెత్తసేకరణకు 130కి పైగా ఎలక్ట్రిక్ సీఎన్జీ ఆటోలు వినియోగంలోకితెచ్చాం. కుప్పం సెంట్రల్ పార్క్, వచ్చే ఏడాదిలో డీకే.పల్లి పార్క్, మోడల్ బస్ స్టేషన్, ఎన్టీఆర్ స్పోర్ట్ కాంప్లెక్స్ సిద్ధం అవుతాయి. వచ్చే ఏడాది మార్చి కల్లా రాష్ట్రంలోనే తొలి జీరో-ల్యాండ్‌ఫిల్ నియోజకవర్గంగా కుప్పం నిలుస్తుంది. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ నిషేధించాం. నెట్-జీరోనే లక్ష్యంగా ముందుకెళు న్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**స్థానికులతో ముఖ్యమంత్రి ముఖాముఖి...** అంతకు ముందు కుప్పం స్థానిక రైతులు, ప్రజలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. పరిశ్రమలు స్థాపిం చడం ద్వారా తమకు ఉపాధి కల్పించినందుకు ముఖ్య మంత్రికి కుప్పం వాసులు ధన్యవాదాలు తెలిపారు. కుప్పా నికి ఈ స్థాయిలో పరిశ్రమలు వస్తాయని కలలో కూడా అనుకోలేదని, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల రాకతో తమఉత్పత్తులను స్థానికంగా విక్రయించే అవకా శం లభిస్తుందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

**కుప్పంలో పండుగ వాతావరణం...** ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు శనివారం ఏడు పరిశ్రమలకు వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపనలు చేయడాన్ని కుప్పం ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించారు. ఇందుకు అనుగుణంగా కుప్పం బస్టాండు, మండల కేంద్రాలలో పెద్ద పెద్ద డిజిటల్ తెరలను ఏర్పాటు చేసి జనం ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. చంద్రబాబు నాయుడు మధ్యాహ్నం రెండు గంటలకు పరిశ్రమల ప్రతినిధులు, కుప్పం జనంతో అనుసంధానం చేసుకొని వర్చువల్ విధానం ద్వారా పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. కుప్పం జనం, పరిశ్రమల ప్రతినిధులతో చంద్ర బాబు నాయుడు ప్రత్యక్షంగా మాట్లాడుతూ వారి ప్రశ్నల కు సమాధానాలు చెప్తూ కుప్పం జనానికి ప్రశ్నలు వేసి వారి ద్వారా సమాధానాలు కూడా విన్నారు. అదే విధంగా మీరు సంతోషంగా ఉండేందుకు ఏ కష్టానికి అయినా తాను ముందుంటానని జనానికి భరోసా ఇచ్చారు.

**కుప్పం చరిత్రలో ఇదో చారిత్రాత్మకమైన రోజు : కంచర్ల శ్రీకాంత్ ఎమ్మెల్సీ...** కుప్పం చరిత్రలో ఇదో చారిత్రాత్మ కమైన రోజు అని ఎమ్మెల్సీ కంచల శ్రీకాంత్ అన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా 7 పరిశ్రమలకు శంకుస్థాపన చేయడంతో 20 వేల నుంచి 30వేల మందికి ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుం దన్నారు. ఈ పరిశ్రమల స్థాపనతో కుప్పం మేనిఫెస్టో హామీని నెరవేరుస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో కుప్పంలో 16 పరిశ్రమలు వచ్చాయి అని,ఈ పరిశ్రమలు గ్రౌండ్ కావడానికి టీమ్‌వర్క్‌తో పని చేశామ న్నారు. కుప్పం చరిత్రలో ఇదో చారిత్రాత్మకమైన రోజు.. అని ముఖ్యమంత్రి కుప్పానికి హంద్రీ-నీవా ద్వారా నీరు తెచ్చారు. ఇప్పుడు పరిశ్రమలు తెచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. కుప్పంలో 90 వేల ఇళ్లకు వెళ్లి పరిశ్రమల ఏర్పాటుపై ప్రచారం చేపట్టామన్నారు.

# మామండూరు జలపాతం ఎంతహాయిగా ఉందో

**తిరుపతి, మేజర్‌న్యూస్:** డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ కమాండోలా మారారు. తిరుపతికి సమీపంలోని మామండూరు సమీపంలోని అతిథి గృహాల సముదాయాన్ని పరిశీలించారు. ఎకోటూరిజం అభివృద్ధిని పరిశీలించారు. ఒక రోజు పర్యటన కోసం ఆయన శని వారం తిరుపతికి చేరుకున్నారు. శేషాచలం ప్రకృతి రమణీయతను డిప్యూటీ సీఎం, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ ఆస్వాదించారు. తిరుపతి విమానా శ్రయంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్. వి.వెంకటేశ్వర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన పార్టీ శ్రేణులు నాయకులు ఘనంగా స్వాగతించారు.

**ప్రత్యేక గెటప్...** నా స్టైలే వేరు అన్నట్టు డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ ఓ కమాండోగా కనిపిం చారు. పోలీస్ కటింగ్, నేవీ బ్లూ టీ షర్ట్, ఖాకీ ప్యాంటు, జంగిల్ షూ ధరించారు. ఈ గెటప్‌లోనే ఆయన మామండూరు అటవీప్రాంతంలో దాదాపు రెండు గంటల కు పైగానే గడిపారు. తిరుపతికి సమీపంలోని మామ్డూరు అటవీ ప్రాంతంలోకి కమాండో తరహా గెటప్‌లో పవన కళ్యాణ్ చేరుకున్నారు. 105 సంవత్సరాల నాటి అతిథి గృహాన్ని సందర్శించడంతోపాటు ఆ ప్రదేశంలో మొక్కలు కూడా నాటారు. అటవీశాఖ అధికారుల తరహాలోని పవన్ కళ్యాణ్ కూడా కమాండోగా కనిపించారు. నేవీ కలర్ టి షర్ట్, కాకి ప్యాంట్ కాళ్లకు జంగిల్ షూ ధరించిన పవన్ కల్యాణ్ అటవీసప్రాంతంలోపర్యటించారు. తిరుపతి కలెక్టర్ డాక్టర్ వి.వెంకటేశ్వర్, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, తిరుపతి డీఎఫ్ఓ సాయిబాబాతో కలిసి మామండూరు అటవీ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్య టించారు. అంతకుముందు మామండూరు అతిథి గృహం వద్ద ఆయన మొక్కలు నాటారు.

**ప్రకృతి ఒడిలో...** మామండరుకు సమీపంలోని అటవీ అతిథి గృహంతో పాటు, షికారిలైను, బావి కాడి లైన్ ప్రదే



శం నుంచి అటవీ ప్రాంతం లోకి ప్రవేశించారు. తిరుమల శేషాచలం కొండలపై నుంచి వచ్చే జలపాతం వద్ద సేదదీ రారు. ప్రకృతి రమణీయతను ఆస్వాదించారు. గుంటి మడుగు జలపాతం ఒడ్డున కూర్చుని సందడం చేశారు. నీటిలో నడుస్తూ ఆహ్లాదంగా గడిపారు. ఆ నది ఒడ్డున తిరుపతి డిఎఫ్ఓ సాయిబాబాతో కలిసి కూర్చొని ముచ్చట్లు చెబుతూ వివరాలు తెలుసుకున్నారు.


**చెట్టును తడిమి...** అడవిలో నాలుగు కిలోమీటర్ల పైగా ప్రయాణం సాగించిన ఆయన రెండు కిలోమీటర్ల పరిధిలో అటవీ ప్రాంతంలోని ప్రతి చెట్టును తడిమారు. కాలి నడకన అధికారులతో కలిసి ప్రతి చెట్టు వద్దకు వెళ్లి దాని ప్రత్యేకత ఎర్రచందనం చెట్లు, అంకుడు, తెల్ల మద్ది వంటి అరుదైన మొక్కలను గురించి తెలుసుకున్నారు. మామం డూరు అటవీ ప్రాంతంలోకి ప్రవేశిం చడానికి ముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్ని నేపియర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ నుంచి మొత్తం అటవీ ప్రాంతాన్ని బైనా క్యులర్స్ ద్వారా పరిశీలించారు. కమాండో డ్రస్సులో. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంట ఉన్న తిరుపతి జిల్లా ఎస్పీ, ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక విభాగం టాస్క్



ఫోర్స్ ఎస్పీగా కూడా బాధితులు నిర్వహిస్తున్న ఎల్ సుబ్బరాయుడు అటవీ ప్రాంతాన్ని, అందులో ఉన్న ప్రత్యేకతలను వివరించారు. శేషాచలం అటవీ ప్రాంత సరిహద్దులతో పాటు స్వర్ణముఖినది ఎక్కడ నుంచి ప్రారం భమవుతుంది? ఈ ప్రదేశంలో ఉన్న సహజ వనరులు ప్రధానంగా అడవులకు సంబంధించి వివరాలను అధి కారులను అడిగి పవన్ కళ్యాణ్ తెలుసుకున్నారు.

**మడుగులో సరదాగా....** సమీపంలోని అటవీ ప్రాంతంలో అనేక వాగులు ప్రవహిస్తూ ఉంటాయి. అందులో గుంటి మడుగు వాగు వద్ద ఒడ్డున కూర్చుని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సెలయేర్ల సవ్వడి నీటి ప్రవాహాన్ని పరిశీలి స్తూ పరవశించారు.

**ఎర్రచందనం విక్రయంపై ప్రశ్నలతో పవన్ కళ్యాణ్ అధ్య యనం ఇలా సాగింది...** అబ్బో.. చాలా బరువు ఉందే..! ఎర్రపుష్పాలు ఇంతబరువు ఉన్న మొక్కలు ఎలా తరలిస్తు న్నారబ్బా..! డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ మదిలో మెదిలిన సందేహం ఇది. తిరుపతి జిల్లాలో ఒకరోజు పర్యటన కోసం వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మామండూరు సమీపంలోని శేషాచలం అటవీ ప్రాంతంలో పరిశీలించారు. ఆ తర్వాత అక్రమంగా రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలతో ఏర్పాటు చేసిన గోదామును పరిశీలించారు. ఎర్రచందనం దుంగల విక్రయాలపై నిర్వహిస్తున్న పద్ధతు లపై అటవీశాఖ మంత్రి అధికారులను ప్రశ్నలతో హైరా నాకు గురిచేశారు. అక్రమ రవాణా చేస్తుండగా స్వాధీనం



చేసుకున్నదుంగలకోసం మంగళం సమీపంలోని గోదాము ఏర్పాటు చేశారు. అక్కడికి తీసుకొస్తున్న ఎర్రచందనం దుంగల రికార్డుల నిర్వహణపై సమాచారం తెలుసు కునే ప్రయత్నంలో డిజిటిలైజేషన్ ఎందుకు చేయడం లేదనే ప్రశ్నకు సమాధానం దొరకలేదు. ఒకవేళ వర్షం పడి పాడైతే, వివరాలు ఎలా తెలుస్తాయని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. దీంతో సాఫ్ట్ కాపీ ఉందని వివరిస్తూ, ఏ ప్రాంతం నుంచి తీసుకుని వచ్చామనే పర్మిట్లు, విక్రయాల అనంతరం నమోదు చేసే రికార్డులను చూపించారు. దీనికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతృప్తి చెందినట్టు కనిపించ లేదు.

**ప్రశ్నలే.. ప్రశ్నలు..** ఎర్రచందనం దుంగల గోదాంను పరిశీలించిన సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనేక ప్రశ్నలు సంధించారు. ఆసాంతం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసేవిధంగా పరిశీలన చేసినట్లు కనిపిస్తోం ది. ఈ ఎర్రచందనం దుంగల విలువ ఎంత? ఎవరు కొంటున్నారు. ఎంతకు విక్రయిస్తున్నారు? కథలు చెప్పొ ద్దు. గ్రేడింగులపై రకరకాలు చెబుత్నునారు. బాగుండి. విక్రయాలు సాగించే సమయంలో లోగ్రేడ్ కలిపేస్తున్నార న్నది నిజమేనా అని ప్రశ్నించారు. తిరుపతి అటవీ శాఖ అధికాలు ఎర్రచందనం దుంగల విలువను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు వివరించారు. ఇది ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగ నీటి బరువుతో పోలిస్తే 1.4% బరువు ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది మునుగుతుందని అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు వివరించారు. మెటాలిక్ సౌండ్ వచ్చే ఈ ఎర్రచందనం దొంగ వాయిద్య పరికరాల తయారీకి ఉపయోగపడుతుందన్నారు. బి గ్రేడ్ ఎర్రచంద నం మెటాలిక్ సౌండ్ వస్తుంది ఇది జపాన్ వాళ్ళు ఎక్కువ గా కొనుగోలు చేస్తారన్నారు. నాలుగు రకాల గ్రేడింగ్‌తో ఉన్న ఎర్రచందనం దొంగలను వాటి ప్రాధాన్యతను అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారుల నుంచి తెలుసుకున్నారు.

## జర్నలిజం పేరుతో ఉద్యోగులను వేధిస్తే చర్యలు తప్పవు



- బ్లాక్ మెయిల్ చేసినట్లు ఫిర్యాదు
- ఒక విలేఖరి అక్రిడిటేషన్ కార్డు రద్దు
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జర్నలిజం పేరుతో ఉద్యోగులను వేధించడం తగదని, అలా బ్లాక్ మెయిల్ చేసే విలేకరులపై తగిన చర్యలు తప్పవని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటం, వారిని బ్లాక్ మెయిల్ చేయకుండా కార్యాలయంలోని సిబ్బంది నిర్భయంగా పని చేసుకునే వాతావరణం కల్పించడం తన బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఇద్దరు స్థానిక పాత్రికేయులు కార్యాలయంలోని మహిళా ఉద్యోగులతో సహా ప్రభుత్వ ఉద్యోగులను పదేపదే బ్లాక్ మెయిల్ చేశారని, బెదిరించడానికి ప్రయత్నించారని తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారించి ఆ ఇద్దరిలో ఒకరు అక్రిడిటేషన్ కార్డు కలిగిన వారు వారి కార్డును రద్దు చేశామన్నారు. పౌరులు, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కనకదాసు జయంతి

**– కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శ్రీదాస శ్రేష్ట కనకదాస జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పలమనేరు కురబ సంఘ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనకదాస చిత్రపటానికి పూజలు చేసి పుష్పాంజలి ఘటించారు. కనకదాసు చూపించిన మంచి మార్గంలో అందరూ నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వం సైతం కనకదాసు జయంతిని అధికారికంగా ప్రకటించి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు, కురబ సంఘ నాయకులు సోమశేఖర్ గౌడ్, బత్తి గౌడు, నాగభూషణం, సుబ్బన్న,ఈశ్వర్ గౌడ్, శివ, విశ్వనాథ, చలపతి, లతో పాటు కూటమి నాయకులు ఆర్వి బాలాజీ, రామచంద్ర నాయుడు, బ్రహ్మయ్య, దిలీప్ కుమార్, విజయ్ తదితరులున్నారు.

## మాజీ సర్పంచ్ మురళీని పరామర్శించిన ఎమ్మెల్యే అమర్నాథ్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండల మాజీ సర్పంచ్ యల్లంపల్లి మురళిని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పరామర్శించారు. మురళి తల్లి తిప్పక్క శనివారం ఆకస్మిక మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్థానిక మండల టిడిపి నేతలు కలిసి ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మురళి కుటుంబీకులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ రహీం, నాయకులు భాస్కర్ రెడ్డి, గిరిధర్ గోపాల్, బాలాజీ,రవి, మంజునాథ్, మురళీ తదితరులున్నారు.

## బాలిక విద్యార్థులకు కరాటే తరగతులు



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని కె.గొల్లపల్లె హై స్కూల్ ప్లస్‌లో బాలిక విద్యార్ధులకు సర్వశిక్ష ఆభియాన్ (ఎస్.ఎస్.ఎ) ద్వారా 6నుంచి 9తరగతుల బాలికల విద్యార్థులకు కరాటే తరగతును మొదలైనట్లు ఇన్ చార్జి హెచ్‌ఎం. జె.భాస్కర్ రెడ్డి తెలిజేసినారు. గ్రామ ప్రాంత బాలికలకు ఆత్మరక్షణ కోసం ఈ తరగతులు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుంది,బాలికలో ఆత్మవిశ్వాసం, సాహసం ,దైర్యం ఏర్పడుతుంది అని సీనియర్ గణితోపాధ్యయుడు కె.కనకాచారి చెప్పారు. ఈ శిక్షణ సుమారుగా120మంది విద్యార్దులకు రెండునెలలు పాటు,సాయంత్రం ఓ గంట నేర్పుతారు.కరాటే మాస్టర్స్ ఎ.దివ్య,ఎస్.సింధు వ్యవహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, కనకాచారి, మదన్ మోహన్, దామోదర్ రెడ్డి, ఆష,కె.భారతి, రమాదేవి, మంజుల, కె.అరుణభారతి, రాజేశ్వరి, హిమబిందు, సుల్తాన్, షణ్మగం పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ పాఠశాల నుండి ముగ్గురు బాలురులు ఎంపిక

**తడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి కబాడీ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎన్నికయ్యారు. నెల్లూరు జిల్లాలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నందు జరిగినటువంటి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ కబాడీ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయి వరకు ముగ్గురు బాలురు ఎన్నిక కావడంపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిత మరియు పిడి రేవంత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.అండర్ 17 విభాగంలో సిహెచ్ రుక్ మస్తాన్, వి అవినేష్, ఎంపిక కాగా అండర్ 14 విభాగంలో వి గోకుల్ అనే విద్యార్థి ఎంపికయ్యారు వీరిని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## భక్త కనకదాసు జీవితం అందరికీ ఆదర్శనీయం



**– జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** భక్తకనకదాసు కర్ణాటక లోని గొప్ప భక్తుడు, ఆధునిక కవి, తత్వవేత్త, సంగీతకారుడని ఆయన జీవితం మనందరికీ ఆదర్శనీయమని జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తెలిపారు.శనివారం స్థానిక చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న పి జి ఆర్ యస్ మీటింగ్ హాల్ నందు ఉదయం 10 గంటలకు జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు చిత్రపటమునకు పూలమాలవేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ భక్త కనక దాసు1509 -1609 కర్ణాటకలోని గొప్ప భక్తుడు, ఆధునిక కవి, తత్వవేత్త, సంగీతకారుడు, స్వరకర్త, కనకదాసు కర్ణాటక సంగీతం కోసం కన్నడ భాషలో రచించిన కీర్తనలు, ఉపభోగాల వలన బాగా ప్రాచుర్యం పొందాడు. ఆయన రచనలు, కీర్తనలు ప్రజలకు భక్తిని మానవత్వాన్ని బోధించాయాన్నారు. భక్త కనకదాసు బోధనలు మానవతా విలువలకు ప్రతీకగా నిలిచాయన్నారు. 111 ఇతర హరిదాసుల్లాగే ఇతను కీర్తనల్లో సాధారణ కన్నడ భాషను ఉపయోగించాడు.కర్ణాటక రాష్ట్రంలో హవేరీ జిల్లా, బాద గ్రామంలో బీరప్ప, బాచమ్మ దంపతులకు కనకదాసు 1509 సం.లో జన్మిందాడు. కనకదాసు అసలు పేరు తిమ్మప్ప నాయకుడు. ఇతను బాగా చదువుకొని సమాజాన్ని అన్ని కోణాలలో సూక్ష్మ పరిశీలన చేశాడు. చిన్న వయస్సులోనే ఇతను నరసింహ స్తోత్రం. రామద్యాయ మంత్రం, మోహన తరింగిణి అనే కవిత్వాలను రచించాడని తెలిపారు. కనక దాసు సామాన్యులకు అర్ధమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ, కీర్తనలు రాస్తూ, వేదాంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడయ్యాడన్నారు. అతని కీర్తనల్లో ఒకదాని ప్రకారం కనకదాసు ఒక యుద్ధంలో తీవ్రంగా గాయపడ్డాడు. అద్భుతమైన రీతిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నట్లుగా వ్యాఖ్యానించాడు. వ్యాసరాయ స్వామిజీ వారితో సంప్రదించి కనుకదాసుని ఆలయంలోనికి రమ్మని ఆహ్వానం తెలపమని పూజారులను కోరారన్నారు. వ్యాసరాయ స్వామిజీ చెప్పినా కూడా బ్రాహ్మణ పూజారులు కనకదాసుకు శ్రీ కృష్ణ దర్శనానికి అనుమతి నిరాకరించారు. కనకదాసు గుడి బయట కూర్చుని భక్తి పారవశ్యంతో శ్రీకృష్ణ కీర్తనలు గానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వాసంతి, టి డి పి లీడర్ షణ్ముగం, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పీపీఎస్ సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే అమర్

**– సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పరిరక్షణ సమితి సేవలు అభినందనీయమని స్థానిక శాసనసభ్యుల అమరనాథ రెడ్డి కొనియాడారు. ఇప్పటిదాకా పలమనేరు పరిరక్షణ సమితి (పి పి ఎస్ ) చేపట్టిన సేవలను గుర్తించి ఈ మధ్యకాలంలో స్వచ్ఛాంధ్ర సేవా అవార్డును ప్రభుత్వం అందించింది. దీంతో రాష్ట్రస్థాయిలో స్థానిక మున్సిపల్ కార్యాలయము మరియు ప్రభుత్వం ద్వారా జిల్లా స్థాయిలో ఉత్తమ ఎన్జీఓగా పలమనేరు పరిరక్షణ సమితిలు అవార్డులను దక్కించుకున్నాయి. దీంతో శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలలో మరింత ముందుకు వెళ్లాలని వారికి ఆయన సూచించారు. ఈ సందర్భంగా పీపీఎస్ నాయకులు ఎమ్మెల్యేకు ఓ వినతి పత్రాన్ని సమర్పించారు. పలమనేరు రెవెన్యూ డివిజన్ ప్రధాన కేంద్రం కావడంతో ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యం అత్యవసరం అని, ప్రస్తుతం రైల్వే, హైవే యాక్సెస్ లేకపోవడం వలన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ అంశాన్ని సానుకూలంగా పరిగణించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు టి.ఎల్. నరసింహులు, కార్యదర్శి నారాయణ, కార్యవర్గ సభ్యులు విజయ్‌కుమార్ రెడ్డి, పొన్ముడి, రామచంద్ర, విజయ్‌కుమార్, రెడ్డెప్ప, వెంకట్, మురళి, శ్రీపురం సీతారామయ్య, వీరభద్ర, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముత్యాలమ్మ తల్లి దశమ వార్షికోత్సవం

**– ముత్యాలమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి**





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇతేపల్లి గ్రామం లో వెలసిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. ముందుగా పులివర్తి సుధా రెడ్డికి ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఆలయంలో నిర్వహించిన కుంభాభిషేకం, హోమం పూజలో పాల్గొన్నారు . ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న సుధా రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులను, గ్రామస్తులను ఆప్యాయంగా పేరుపేరునా పలకరించారు. పులివర్తి సుధా రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మంచి కోసమే కోటి సంతకాల ఉద్యమం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ కళాశాలల ప్రైవేటీకరణ కోసం కోటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకొని, ప్రజలకు మంచి చేయడానికి వైఎస్‌ఆర్సిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల ఉద్యమం చేపట్టామని బీసీ సెల్ మండల అధ్యక్షులు గంజి దయా కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. సులూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి కిలివేటి సంజీవయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని రావులపాడు కొత్తూరు పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షులు గంజి దయా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్యను అందించాలని సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో 17 మెడికల్ కాలేజీలను తీసుకువస్తే, కూటమి ప్రభుత్వం వాటిని ప్రజలకు దూరం చేసి దుర్మార్గానికి పూనుకుందని ధ్వజమెత్తారు.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నాయుడుపేటలోని వినమాల ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద చోటు చేసుకుంది. వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అతని వద్ద ఉన్న ఆధారాల మేరకు మృతుడు సత్యవేడు నియోజకవర్గం మదనపాలెం ప్రాంతానికి చెందిన నిడిగంటి చంద్రశేఖర్ (46)గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కపిలేశ్వరాలయంలో రుద్రహోమం ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కపిలేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీ కపిలేశ్వరస్వామివారి హోమం (రుద్రహోమం) శనివారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. నెల రోజుల పాటు జరుగుతున్న హోమ మహోత్సవాల్లో భాగంగా నవంబరు 8 నుండి 18వ తేదీ వరకు 11 రోజుల పాటు ఈ హోమం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం పూజ, రుద్రజపం, హోమం, లఘు పూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం పూజ, జపం, హోమం, రుద్రత్రిశతి, బిల్వార్చన, నివేదన, విశేషదీపారాధన, హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్‌కు కొట్టే సాయి ప్రసాద్ ఘన స్వాగతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కె పవన్ కళ్యాణ్ కి తిరుపతి విమానాశ్రయంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కి శ్రీకాళహస్తి ప్రాంతం అభివృద్ధి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన పౌర సేవలు, భక్తులకు చేయవలసిన సౌకర్యాలు గురించి వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పలు ప్రజా సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ స్థంభం ఏర్పాటు



**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** పుణ్య సముద్రం గ్రామంలో విద్యుత్ స్తంభం వంగిపోయి కరెంటు వైర్లు నేలకు తాకుతూ ఉండేది. బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తవణంపల్లి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు చిట్టెమ్మ ప్రత్యేక చొరవ తీసుకొని మండల పార్టీ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర చౌదరి క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ నాయుడు, మారేడుపల్లి గురజాల సుధాకర్ నాయుడు, క్లస్టర్ కో కన్వీనర్ శరవణ కుమార్ వెంటనే సూచన చేయడంతో పైపల్లి ట్రాన్స్కో సిబ్బంది కరెంటు స్తంభ మర మత్తు పని చేపట్టారు.

## నేడు మండలంలో విప్ థామస్ పర్యటన



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అన్నూరు పంచాయతీ పరి ధిలో ఉన్న చౌటూరు(కృష్ణ సముద్రం) గ్రామంలో గత వర్షాలకు ఇల్లు పడిపోవడంతో వారి జ్ఞానమ్మ కుటుంబానికి రూ.50 వేల చెక్కు పంపిణీ కార్యక్రమం ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ అందజేస్తారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## వన వేణుగోపాల స్వామికి క్షీరాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడా రెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామికి శనివారం క్షీరాభిషేకం చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహక్కులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరపత్రాలను ఆవిష్కరణ



**పుంగనూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరపత్రాలను పుంగనూరు హిందూ ధర్మ ప్రచార పరిషత్ త్రిమూర్ రెడ్డి శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను 1925లో డాక్టర్ కేశవరావు బలరాం స్థాపించారని, ఇప్పటికీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న దని, ఈ స్వయంసేవక్ సంఘంలో లక్షల మంది స్వయం సేవకులు నిస్వార్థంగా సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు జగదీష్ రాజు, టీవీఎస్ ప్రసాద్, చంద్రశేఖర్ రాజు, అద్దాల నాగరాజు, కుమార్, బాలసుబ్రమణ్యం ,పత్రాలు రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు మాజీ డిప్యూటీ సీఎం ఘన నివాళి



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** మండలంలోని వెంకటాపురం మాజీ సర్పంచ్ చంద్రగిరి వెంకటేష్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి శనివారము వెంకటాపురం చేరుకుని మాజీ సర్పంచ్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమితీ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. బాదిత కుటుంబ సభ్యులు చంద్రగిరి తంభయ్య సోదరులు, సర్పంచ్ సతీమణి ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిత జనార్ధన్ వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాక

**- కుంకి ఏనుగుల శిబిరం, గజారామము నగరవనము ప్రారంభించనున్న ఉప ముఖ్యమంత్రి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప ముఖ్యమంత్రి తన పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయం నుండి బయల్దేరి ఉ. 10.35 గం.ల కు పలమనేరు మండలం పెంగరగుంట కు చేరుకుంటారని, అనంతరం రోడ్డు మార్గాన బయల్దేరి ఉ.10.50 గం.లకు పలమనేరు సమీపంలోని ముసలిమడుగు ఏనుగు శిబిరం చేరుకుని మానవ – వన్యప్రాణి ఘర్షణ నిర్వహణ, కుంకి ఏనుగుల శిక్షణ శిబిరాన్ని సందర్శించి మొక్కలు నాటతారన్నారు. కార్యక్రమం అనంతరం కుంకీ ఏనుగుల శిబిరం, గజారామము నగర వనాన్ని ఉపముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. తదుపరి రైతులతో ముఖా ముఖీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం పూర్తి చేసుకుని మ.12.45 గం.లకు ముసలిమడుగు నుండి పెంగరగుంట హెలిప్యాడ్ చేరుకుని తిరుపతి విమానాశ్రయం బయల్దేరి వెళతారన్నారు.

## రాయలూ చెరువు లోతట్టు ప్రాంతాల బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సత్యేవేడు నియోజకవర్గం కెవిపురం మండలం పాతకాలంలో వున్న రాయలచెరువుకు గండి పడి సర్వం కోల్పోయిన బాధితులను శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున సహాయం అందించెందుకు కృషి చేస్తామని బాదితులకు హామీ ఇచ్చారు. గ్రామాల వారిగా పంట నష్టాలు, ప్రజలకు ఇబ్బందులు, పొలాలు ఇసుక దెబ్బలు పెరుకుపోవడం, పశు



వులు చనిపోవడం, సర్వే చేయించి ఆ ప్రాంత ప్రజలకు అన్ని విధాల ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాయలు చెరువుకు గండి పడటం ద్వారా పాతపాలెం, కళత్తూరు ఎస్సీ కాలనీ పాత పాల్యేం అరుంధతి వాడలో ఉన్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అయ్యారని, పశువులు గొర్రెలు గేదలు మేకలు మూగజీవాలు కోల్పోయారని పెట్టుకున్న పంట వందలు ఎకరాలలో పంట కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించేలా చూస్తామన్నారు. సుమారు 2000 కుటుంబాలు వీధిదన పడ్డారని వారికి సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ ప్రమాదానికి గురి అయిన ప్రజలకు, మూగజీవాలకు ప్రభుత్వం సహాయ అందించేలా కృషి చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేవిబిపురం మాజీ ఎంపిపి సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు జయరామి రెడ్డి, సుదర్శన్ నాయుడు, రమేష్, సురేష్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, అంజూరు సుధాకర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:**



ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మండల ఎస్టియు నాయకులు డిమాండ్ చేశారు. మండలంలో శనివారం ఎస్టియు ఉపాధ్యాయ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీరామాపురం,కరసనపల్లి, ముత్తుకూరు, రాజుపల్లి, పెద్దవెలగటూరు, శంకరరాయలపేట, నిడిగుంట ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమస్యలు తెలుసుకుంటూ సభ్యత్వాన్ని నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ఆర్థిక కమిటి సభ్యులు మునెప్ప మొదలి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ను బోధనేతర పనులు అప్పజెప్పరాదని, యాప్ ల భారం తగ్గించి ఉపాధ్యాయుల సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. ఎస్టియు మండల శాఖ అధ్యక్షులు బాబు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్‌టియు ఎప్పుడూ ముందుండి పోరాడుతుం దని, మండలంలోని ఉపాధ్యాయులు తమ సమస్యలను తెలియచేస్తే వాటిని జిల్లా,రాష్ట్ర నాయకులకు తెలియచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌టియు సీనియర్ నాయకులు వాసన్న , రాష్ట్ర మైనారిటీ కమిటీ సభ్యులు అంజాద్ అలీఖాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు,లక్ష్మీపతి, శ్రీనివాసులు, హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలత్తూరు వరద గ్రామానికి దుప్పట్లు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం కేవీబీపురం మండలం ఓలూరు రాయలు చెరువు తెగిపోవడంతో పరిసర గ్రామాలైన కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలు నీటిము నిగాయి. కలత్తూరు



హరిజనవాడ గ్రామ ప్రజలకు తాడిపత్రి అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చేతులు మీదుగా దుప్పట్లు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ కెవిబిపురం మండలం కలత్తూరు గ్రామంలో చెరువు తెగిపోయి గ్రామం మొత్తం కూడా మునిగిపోయిన పరిస్థితి ముఖ్యంగా హరిజనవాడ కు చాలా తీవ్రమైనటువంటి నష్టం జరిగింది, పశువులు కొట్టుకొని వెళ్లిపోయాయి, ఇళ్లల్లోకి నీళ్లు వెళ్లిపోవడం వల్ల ఇంట్లో ఉన్నటువంటి వస్తువులు మొత్తం కూడా పనికిరాకుండా అయిపోయాయి , ట్రాక్టర్లు, స్కూటర్లు, విద్యుత్ స్తంభాలు, ఎద్దులు బండిలతో సహా నీటి ప్రవాహంలో కొట్టుకొని వెళ్ళిపోయాయి, ఈ సమయంలో అక్కడ ప్రజలకు కోసం దుప్పట్లు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరి శెట్టి సంతన్ కుమార్, నియోజవర్గం యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, డేవిడ్, తేజు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రమాదాలు జరుగుతున్న నిద్రావస్థలో ఉన్న రోడ్డు భవనాలశాఖ అధికారులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం నుండి పచ్చికాపలం కి వెళ్లే రోడ్డు చిన్న కనుమ వద్ద నిరంతరం ప్రమాదాలు జరుగుతున్న నిద్ర వస్త లో రోడ్డు భవనాలు శాఖ అధికారులు ఉన్నాను. ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు. చిన్న కనుమ వద్ద వారానికి ఒకసారి మలుపు వద్ద విద్యుత్ స్తంభాన్ని టిప్పర్ లారీఢీ కొని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. శనివారం తెల్లవారుజామున 3 గంటలకు సమయంలో టిప్పర్ లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు తగలలేదు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పందించి సూచిక బోర్డు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. పచ్చికాపలం నుండి కార్వేటి నగర్ మీదుగా టిప్పర్ లారీలు 24 గంటసేపు ప్రయాణించడం వల్ల ప్రయాణికులు ఈ మార్పుల్లో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎప్పుడు ఏ సమయంలో ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి టిప్పర్ లారీలను వేరే మార్గం గుండా వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. గత ఏడాది టిప్పర్ లారీ బ్రేక్ ఫైలే అయ్యి ప్రయాణికుల దూసుకుపోయి ఆ సమయంలో ద్విచక్ర వాహనాలు కారు ధ్వంసం అయింది, ఈ ప్రమాదంలో ఒక మహిళ మృతిచెందగా మరొకరు తీవ్ర గాయాలు అయ్యింది. ప్రతి గురువారం కార్వేటి నగరంలో పచ్చికాపలం రోడ్డు వద్ద వారపు స సంత రోడ్డుపైనే నిర్వహిస్తున్నారు. అటువంటి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అవునా అధికారులు స్పందించి వారపు సంతను వేలుపల లేకుండా వారపు సంత ప్రహరీ గోడ లోపల ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# కళ్యాణకట్ట, లడ్డూ కౌంటర్ వద్ద హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు

## భక్తుల అభిప్రాయ సేకరణపై అదనపు ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని కళ్యాణకట్ట, లడ్డూ కౌంటర్ వద్ద హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ



అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తులకు ఎప్పటికప్పుడు మరింత మెరుగైన సకర్యాలు కల్పించేందుకు టీటీడీ అభిప్రాయ సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఐవీఆర్ఎస్, వాట్సాప్, శ్రీవారి సేవకుల ద్వారా భక్తుల నుండి క్రమంగా అభిప్రాయాలను సేకరించడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో శనివారం ఉదయం భక్తుల నుండి అక్టోబర్ నెలలో సేకరించిన అభిప్రాయాలపై విభాగాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆయన అభిప్రాయాలపై అధికారులతో చర్చిస్తూ పలు అదేశాలు జారీ చేశారు. కాలిబాట మార్గాల్లో పంచాయతీ, ఆరోగ్య విభాగాలు కలసి తరచూ తనిఖీలు నిర్వహించి ఆ మార్గాల్లోని దుకాణాల్లో వస్తువుల ధరలను పర్యవేక్షించాలన్నారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించేటప్పుడు అన్న ప్రసాదం సిబ్బంది చేతులకు తొడుగులు ధరించి ప్రసాదాలు వడ్డించాలని సూచించారు. భక్తులు చేతులు కడుగు ప్రదేశం, హాళ్లలో తడి లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. లగేజీ కౌంటర్ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా భక్తులకు సకాలంలో లగేజీ అందేలా సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని చెప్పారు. భక్తులు గదుల కాషన్ డిపాజిట్ తిరిగి పొందడంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రిసెప్షన్ విభాగం చర్యలు తీసుకోవాలన్నారు. ఏటీసీ నుండి ఆక్టోపస్ సర్కిల్ వరకు ఉండే క్యూలైన్లలో భక్తులకు అన్న ప్రసాదం, తాగునీరు అందేలా అధికారులు నిత్యం క్యూలైన్లను పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా క్యూలైన్లు, కంపార్ట్ మెంట్లలో పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని ఆదేశించారు. అన్న ప్రసాదం, ఆరోగ్య, విజిలెన్స్, క్యూలైన్ల నిర్వహణ, లడ్డూ కౌంటర్ విభాగాలపై వచ్చిన భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. తదుపరి సమావేశంలో వాటి పురోగతిపై రిపోర్టు సమర్పించాలని చెప్పారు. అనంతరం గోపార్క్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి తిరుమలలోని పార్కింగ్ సమస్య పరిష్కారాలకు పార్కింగ్ యాప్ అభివృద్ధి, స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్రణాళిక, పార్కింగ్ ప్రీ బుకింగ్, నిర్దేశిత పార్కింగ్ జోన్లు గుర్తింపు, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ సమావేశంలో టీటీడీలోని వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అగస్త్యేశ్వరుని రథోత్సవం

### రథాన్ని లాగటానికి పోటీలు పడ్డ భక్తులు

### కామధేను వాహనంలో భక్తులకు కనువిందు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలోని పవిత్ర స్వర్ణముఖి నది గట్టున వెలసి ఉన్న పురాతన రుద్ర పాదాల ముక్కోటి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళ వారం ఆనందవల్లి సమేత అగస్త్యేశ్వరస్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఉంచి ఆలయం చుట్టూ ఊరేగించారు. అర్చకులు స్వామి అమ్మ వార్లను వేకువ జామున సుప్రభాతసేవతో మేల్కొల్పి నిత్య పూజలు చేశారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నానావిధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి పుష్పాలను సింగారించారు. స్వామి



వారి పురాతన రథంలో ఆనందవల్లి, అగస్త్యేశ్వర స్వాముల వారిని వేయించేపుగా తీసుకొని వచ్చి ఆశీర్వది చేశారు రథాన్ని ఆలయం చుట్టూ ఊరేగించారు. పోటీలు పడి భక్తులు రథాన్ని లాగారు. మధ్యాహ్నం ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో తొండవాడ గ్రామస్తులు, యువత అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సుబ్రమణ్య స్వామి బృందం, భక్తులు, గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో ఒకే వేదికపై తండ్రి, కొడుకులు

### విధి నిర్వహణలో భాగంగా ఒకే వేదికపై తండ్రి కొడుకులు ...

### తిరుపతిలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తిరుపతి పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో అటవీ శాఖాధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఉప ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జి.ఆర్. మధుసూదన్ తన విధుల్లో భాగంగా పాల్గొన్నారు. అదే కార్యక్రమంలో ఆయన తండ్రి జి.రామచంద్ర, తిరుపతి అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ కూడా పాల్గొన్నారు. విధి నిర్వహణ పరంగా ఒకే వేదికపై తండ్రి–కొడుకులు కలిసి పనిచేయడం అందరికీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాలనా పరమైన ప్రభుత్వ సేవా బాధ్యతల్లో తండ్రి–కొడుకులు కర్తవ్యనిష్ఠతో వ్యవహరించడం ప్రభుత్వ యంత్రాంగంలో ఆదర్శంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం అభినందించారు.

# పాఠశాలల్లో మహిళా "శక్తి టీమ్" పోలీసులు అవగాహన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా మహిళా పోలీస్ విభాగానికి చెందిన శక్తి టీమ్ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడింది. ఈ క్రమంలో, తిరుపతి నగరంలోని పి.పి.చావడీ, ఎస్.వి.హైస్కూల్ విద్యార్థులకు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, సైబర్ నేరాలు, శక్తి యాప్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు, మొబైల్ వాడకం గేమ్స్ వల్ల కలిగే అనర్థాలు, విద్య ప్రాముఖ్యత, తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవ భావం, జీవిత లక్ష్యాలు సాధించడంలో మార్గదర్శకత, నైతిక విలువలు మహిళా, బాలల భద్రత అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివాజీ ఆధ్వర్యంలో సత్యనారాయణపురం జడ్పీ హైస్కూల్‌లోని అమ్మాయిలకు రాణిలక్ష్మీబాయి ఆత్మ రక్షణ పరిష్కరణలో భాగంగా కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ విశ్వాసం పెరగడం, అత్యవసర పరిస్థితుల్లో ఆత్మరక్షణ చేయగలిగే సామర్థ్యం ఏర్పడటం వంటి అంశాలను వివరించారు. అమ్మాయిలకు సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల కలిగే సమస్యలు, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ అరెస్టు గురించి వివరించి, సమాజంలో జరుగుతున్న మహిళా –బాలలపై నేరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే అత్యవసర సేవలకు సంబంధించిన టోల్‌ఫ్రీ నంబర్లు (112, 181) గురించి అవగాహన కల్పించారు జిల్లా పోలీస్ శాఖ తరపున విద్యార్థుల్లో సురక్షితమైన, నిర్మాణం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## ఉచిత వేరు శెనగ విత్తనాలు చే పంపిణీ ఎమ్మెల్యే

**సత్యవేడు మేజర్ న్యూస్:** శనివారం ఉదయం పిచ్చాటూరు మండలంలోని సిద్ధిరాజు కండ్రిగ కు ఎమ్మెల్యే చేరుకొని రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే వేరు శెనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆదిమూలం ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ నిపుణులు డాక్టర్ గంగాధరం, మాజీ సర్పంచ్ జ్యోతి రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు మొలకలపూడిలో కోటి సంతకాల ఉద్యమాన్ని జయప్రదం చేయండి:గొట్టికాటి రవీంద్రారెడ్డి



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం మొలకలపూడిలో నేడు ఆదివారం వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డి కోరారు.ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ,వైఎస్ఆర్సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ మురళీధర్,మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి,జిల్లా కార్యదర్శి కామిరెడ్డి కస్తూరి రెడ్డి,ముఖ్య నాయకులు హాజరవుతారన్నారు. మండలంలోని అన్ని పంచాయితీల వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. మొలకలపూడిలో ఆదివారం సాయంత్రం మూడు గంటలకు నిర్వహించనున్న కోటి సంతకాల ఉద్యమాన్ని జయప్రదం చేయాలని ఓ ప్రకటనలో కోరారు.

## ప్రైవేటీకరణతో వైద్య విద్యకు దూరం

**గూడూరు, మేజర్‌న్యూస్ :** వైద్య కళశాలల ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం పునః పరిశీలన చేయాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు బాల గుర్రం బాబు కోరారు. గూడూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల గుర్రం బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తుందని దీనివల్ల పేదవారు వైద్య విద్య చదవలేరని తెలిపారు. ఉన్నత వర్గాలకు అనుకూలమైన విధానలతో వారు మాత్రమే డాక్టర్లు అవుతారని తెలిపారు. పాఠశాల విద్యా విధానంలో తీసుకువచ్చిన మార్పులతో గ్రామాల్లో చిన్నతనంలోనే అనేకమంది విద్యకు దూరమవుతున్నారని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీనివాసులు, భాస్కర్, ఫయాజ్, గౌస్ బాషా, ఇబ్రహీం, ఖలీల్, హరి గౌడ్, గీతా తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోపాటు క్రీడలతో ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయులు నరేంద్ర అన్నారు. మండలంలోని సిడి కండ్రిగ పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడలను ప్రధానోపాధ్యాయులు నరేంద్ర కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ తో పాటు క్రీడలపై ప్రత్యేక చూపాలన్నారు. అందరూ క్రీడల్లో పాల్గొన్న వారందరికీ బహుమతి ప్రధానం త్వరలో అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలసిన సిసింద్రీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను నియోజక వర్గ ఇన్చార్జ్ గొల్లపల్లి సిసింద్రీ మాదిగ కలసుకు న్నారు. శనివారం ఉదయం ఉమ్మడి చిత్తూరు జిల్లా సమావేశానికి వెళ్తున్న మందా కృష్ణమాదిగను తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గొల్లపల్లి సిసింద్రీ మాదిగ కలవడం జరిగింది. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ఎంఆర్‌పిఎస్ కార్యాచరణపై చర్చించినట్లు తెలిపారు త్వరలో నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని పలు సూచనలు తెలియజేశారు.



## శరణాగతితో భగవంతుని కృప మోక్ష మార్గం




**తిరుపతి మేజర్ న్యూస్ :**శరణాగతి ఒక్కటే భగవంతుని కృపతో మోక్ష మార్గానికి దిక్సూచి అని, శరణాగతితో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి కొలిచి మోక్షం పొందిన స్వామి భక్తుడు అన్నమయ్య అని. ఆయన పేరుతో సంగీత, నృత్యోత్సవం చేపట్టడం అభినందనీయమని అన్నమయ్య వంశీయులు హరినారాయణ ఆచార్య తెలిపారు. గ్లోబల్ ఈవెంట్స్ అధ్యక్షుడు కదిరి వెంకటరమణరావు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు తలపెట్టిన అన్నమయ్య సంగీత, నృతోత్సవం శనివారం మహతి కళాక్షేత్రంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అన్నమయ్య వంశీయులు హరినారాయణ ఆచార్య, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోకుమార్, టీటీడీ రిటైర్డ్ డెప్యూటీ ఈవో చిన్నంగారి రమణ, తిరుపతి సిటీ ఛాంబర్ ప్రతినిధి అయూబ్ ఖాన్, మునిరత్నం అతిథులుగా హాజరై అన్నమయ్య నృతోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు దర్పణం కళలలేనని, అలాంటి కళల వికాసంతో సమాజం సుభిక్షత సుసాధ్యమని తెలిపారు. భక్తాగ్రేషరుడు అన్నమయ్య పేరున సంగీత, నృత్యోత్సవాలు ప్రదర్శిస్తూ నేటి తరానికి అందించడం సంతోషకరమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు మార్గదర్శక మైన కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ కళా సంపదను భావితరాలకు అందించేందుకు దోహదపడాలని కోరారు. అనంతరం తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల నుంచి విచ్చేసిన 150 మంది కళాకారులు తమదైన శైలిలో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, సంగీతాలాపన చేసి సభికులను అలరింపజేశారు. ప్రదర్శన కళాకారులకు ఈ సందర్భంగా జ్ఞాపిక, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అలాగే నృత్య కళా వికాసానికి నిరంతరం కృషి చేస్తున్న నాట్య గురువులు విష్ణుప్రియ, సుధాకమల, భారతి, ఎస్. పూర్ణనమ, పద్మావతిలను ఘనంగా సత్కరించి అభినందించారు.

## ఎస్ వి యూత్ ఆధ్వర్యంలో ఎస్సీ వి దిలీప్ నాయుడు జన్మదిన వేడుకలు





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎస్సీవి నాయుడు కుమారుడు ఎస్ వి దిలీప్ నాయుడు జన్మదినం వేడుకలు శనివారం ఎస్సీవి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు నివాసంలో,కేక్ కట్ చేసి, గజమాలను సత్కరించి, ఎస్సి వి అభిమానులు సమక్షంలో జన్మదినం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎస్సీ వి దిలీప్ వారి తల్లిదండ్రులు దగ్గర ఆశీర్వాదం తీసుకొని, అనంతరం జన్మదినం వేడుకలు పాల్గొని, ఎస్ సి వి అభిమానులు వారి చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు. అనంతరం ఎస్సీవి అభిమానులు వారికి జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ వి యూత్ మాట్లాడుతూ మా పెద్దాయన కుమారుడు తెలుగుదేశం పార్టీ యంగ్ డైనమిక్ లీడర్ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి ఆశీస్సులతో అష్ట ఐరోగ్యాలతో సుఖ సంతోషాలుగా ఉండాలని, ఎస్సీవి అభిమానులు, దీవించారు. అదేవిధంగా మా యువ నాయకుడు శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మ వారి ఆశీస్సులతో ఒక ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు , ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్సీ వి కిరణ్, సత్రవాడ ప్రవీణ్, భాస్కర్ నాయుడు, హరి నాయుడు, సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, అంజూరు సుధాకర్, నారాయణ యాదవ్, సుదర్శన్ నాయుడు, అంజూరు రఘురాం, మద్దినేని మురళి నాయుడు, ఢిల్లీ ప్రతాప్, వినయ్, రాజనాయుడు, మధు నాయుడు, చందు, కయ్యూరి శివ, పసల సురేష్, ఎస్సీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు మండల అధ్యక్షుడిగా శివశంకర్





**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా సురేష్, ఆర్థిక కార్యదర్శిగా కార్తికేయులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హేమచంద్ర రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి యువరాజు తెలిపారు , స్థానిక ఆదర్శప్రాథమిక పాఠశాలలో ఎస్‌టియు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ వాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలకు డంకా హమీద్ భాషా ఎన్నికల అధికారిగా వ్యవహరించడం జరిగింది. ఎస్ టి యు మండల గౌరవ అధ్యక్షులుగా శివాజి, మురుగేశం అసోసియేట్ అధ్యక్షులు నరేష్, వేణుగోపాల్, అమర్నాథ్,రంజిత్, గురవయ్య అదనపు ప్రధాన కార్యదర్శులు :బాబు, ఈశ్వరయ్య ఉపాధ్యక్షులు: యుగంధర్, వాసుదేవ్, మనోజ్, రఘురామకృష్ణరాజు,జగదీషన్, అన్నూరు చంద్రశేఖర్, కార్యదర్శులుగా పురుషోత్తం, సుధాకర్, నరసింహులు, ఉమాపతి ,మహేష్, సెల్వి శ్రీదేవి,ఫామిదాబీ, జయలక్ష్మి మహిళా కన్వీనర్లగా శాంతి, సునీత, నాగజ్యోతి, యశోద, రేఖ, మమత సిపిఎస్ కన్వీనర్లగా దాము, లక్ష్మీ ప్రసాద్, ఫరూక్ తుల్లా,సుజిత,హిమబిందు. ఉన్నత పాఠశాల కన్వీనర్లగా మద్రి శేఖర్, ముని రాజ, పురుషోత్తం, పరంధామ, అక్కారి బాబు, మోహన్ మురళి, గుర్రప్ప, లలిత, మోహన్ యాదవ్ ఎంపికైనట్టు వారు తెలిపారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితులకు భరోసా

### సత్యవేడు మేజర్ న్యూస్:వరద ముంపు గ్రామాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి

**కె.వి.బి పురం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాయల చెరువుకు గండితో నీట మునిగిన పాతపాలెం, కళత్తూరు, కొట్టాలమిట్ట, రాజుల కండ్రిగ గ్రామాలు. దీంతో ఆ గ్రామాలలో అస్తవ్యస్తంగా మారింది.వరద నీటిలో కొట్టుకుపోయిన పంటలు, పాడి పశువులు, పలు వాహనాలు.ముంపుకు గురైన పలు గ్రామాలలో పర్యటించిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, సత్యవేడు నియోజకవర్గ టీడిపి ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ , శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బురదమయంగా ఉన్న గ్రామాలను శుద్ధి చేసేలా సహాయ చర్యలను త్వరిగతిన పూర్తిచేయాలని అధికార యంత్రాంగాన్ని కోరిన శంకర్ రెడ్డి వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరుపున నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.వరద ఉధృతితో నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరిన శంకర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన బాధిత రైతులకు, ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటామని, అధైర్య పడవద్దని భరోసా కల్పించారు.



## తెదేపాలో చేరిన వైసీపీ నాయకులు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గుడిపాల మండలం చీలాపల్లి గ్రామపంచాయతీ రాసనపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీటర్ ఆధ్వర్యంలో రాసనపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సునీల్, రూబన్, శ్రీధర్, బాబు, మరో 20 మంది యువకులు శనివారం చిత్తూరులో ఎమ్మెల్యే వారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు





**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో కేంద్ర మంత్రి ఆహర్దీప్ సింగ్ పూరి, సినీ హీరో అర్జున్, మాజీ మంత్రి ఆర్కే రోజా, సినీనటి శైలజ ప్రియలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలి అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





## కుప్పం చరిత్రలో ఇదో చారిత్రాత్మకమైన రోజు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం అభివృద్ధి చరిత్రలో మరో స్వర్ణాక్షర ఘట్టం నమోదు అయ్యిందని మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఏడు పరిశ్రమలకు వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపనలు చేయడాన్ని మల్లానూరు ప్రజలు, నాయకులు కార్యకర్తలు ప్రత్యక్షంగా వీక్షించారు. ఇందుకు అనుగుణంగా పంచాయతీ కార్యాలయం పక్కన మారమ్మ దేవస్థానంలో పెద్ద పెద్ద డిజిటల్ తెరలను ఏర్పాటు చేసి జనం ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అధికారులు,నాయకులు ఏర్పాట్లు చేశారు. వారు మాట్లాడుతూ కుప్పం ముద్దుబిడ్డ, అభినవ భగీరథుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, పి కే యం హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుల సుచనతో సుమారు మొత్తం రూ.2 వేల కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న పలు పరిశ్రమల శంకుస్థాపన కార్యక్రమాన్ని పర్చువల్ విధానంలో నిర్వహించడమైనధిని రాజ్‌గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉచిత ఆరోగ్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం కుప్పం ఏరియా హాస్పిటల్‌లో కల్పిస్తున్న సదుపాయాలను కుప్పం గ్రామీణ జనం సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి వైస్‌చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్ పేర్కొన్నారు. ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరంకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఏపీ ఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నంలు హాజరయ్యారు. వైస్‌చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి కుప్పం ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. టాటా ట్రస్ట్‌తో ఒప్పందం కుదుర్చుకొని... ప్రతి వ్యక్తికి 49 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి ఆరోగ్య సిబ్బంది మీ ఇంటి ముంగిటికే వచ్చి నమూనాలు స్వీకరించి మీ మొబైల్ కు ఫలితాలు పంపనుందన్నారు. ఎవరైనా దీర్ఘకాలిక రోగాలు ఉంటే ఆసుపత్రిలో ఉచితంగానే పరీక్షలు, మందులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కుప్పం జనం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇలాంటి సదుపాయాలు కల్పించినట్లు ఆమె చెప్పారు. జనం వీటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య కుప్పంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కడ అడ్వైజర్ రాజ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం రాజు పాల్గొన్నారు.



## పేదల గృహ స్వప్నాలకు బాటలు వేసిన ప్రభుత్వం

### కుప్పంలో ధ్రువపత్రాల పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** పేదవారి సొంతింటి కలను నిజం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత స్థలం కలిగి ఇంటి నిర్మాణం కోసం వేచి ఉన్న పేదల ఆశలకు అండగా నిలుస్తూ, గృహ నిర్మాణానికి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తరఫున పేదల ఇంటి నిర్మాణానికి లభించే ఆర్థిక సహాయం, అనుబంధ సౌకర్యాల ధ్రువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ ప్రభుత్వం పేదల కలలను సాకారం చేస్తోంది. కుప్పం నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పి.కె.యం. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుల పర్యవేక్షణలో గృహనిర్మాణ లబ్ధిదారులకు ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం కుప్పం పట్టణం 11వ క్లస్టర్ పరిధిలోని డీకేపల్లి, మోడ్రన్ కాలనీ ప్రాంతాల్లో 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, స్థానిక యూనిట్ ఇంచార్జీలు నబి, డీకేపల్లి మణి, కో ఇంచార్జి కౌన్సిలర్ వేలు, ఏఎంసీ డైరెక్టర్ ఇర్ఫాన్, స్థానిక పార్టీ



అధ్యక్షులు అల్లా బకాష్, డీకేపల్లి మాజీ ఉపాధ్యక్షుడు సోమశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, షాదీ మహల్ డైరెక్టర్ షహనాజ్, బూత్ కన్వీనర్లు గని, సుభాన్ బాబు, ఉమాపతి, బూత్ కో ఇంచార్జి అంజద్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఫరూక్, మైనారిటీ యువజన అధ్యక్షుడు అస్లాం, పట్టణ యువత ప్రధాన కార్యదర్శి సతీష్, మాజీ ఎంపీటీసీ కృష్ణప్ప, కౌన్సిలర్ అభ్యర్థి నాగభూషణం, నాయకులు డీకేపల్లి స్వామి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు. క్లస్టర్ ఇంచార్జి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణ స్వప్నాలను నిజం చేస్తూ సొంత స్థలం ఉండి అర్హత కలిగిన ప్రతి ఒక కుటుంబానికి గృహ నిర్మాణ సహాయాన్ని అందజేస్తుందని తెలిపారు. పేదల భవిష్యత్తు బాగు దిశగా ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాది రాళ్లుగా నిలుస్తాయన్నారు.

## డి-మార్ట్ స్టోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గురజాల






**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరులో ప్రముఖ డీ-మార్ట్ స్టోర్‌ను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రారంభించారు. ట్రైల్ రన్ అనంతరం శనివారం డి-మార్ట్ స్టోర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో ప్రముఖ వ్యాపార సంస్థలు తమ స్టోర్లను ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. నగరవాసులకు తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువుల లభిస్తాయన్నారు. మరిన్ని ప్రముఖ స్టోర్లు రావాలన్నారు. స్టోర్‌లో తిరిగి పలు వస్తువులను కొనుగోలు చేశారు. చాక్లెట్లు కొనుగోలు చేసి నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, కార్పొరేటర్ ఇందు, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అను, నగర తెదేపా అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, నాయకులు రాణి, ఆనంద్, రేఖ, దయాల్, రాము నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్‌డిహెచ్‌ఆర్ విద్యాసంస్థల చైర్మన్ జన్మదిన వేడుకలు

### పేదలకు అన్నదానం... విద్యాసంస్థల విద్యార్థులచే రక్తదానం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని శ్రీ దేవపట్ల హరినాథరెడ్డి డిగ్రీ, పీజీ కళాశాల విద్యాసంస్థల చైర్మన్ డివిఎస్ చక్రవర్తి రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం విద్యా సంస్థలలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, పలు విద్యాసంస్థల అధినేతలు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు చక్రవర్తి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. న్యూబాలాజీ కాలనీలోని ఎస్‌డిహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాలలో భారీ కేకును ప్రిన్సిపల్ ఉషా ఆధ్వర్యంలో అధ్యాపకులు సిబ్బంది కట్‌చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. రుయా ఆస్పత్రి వద్ద 350 మంది పేదలకు, రోగులకు, నిరాశ్రయులకు ఎస్‌డిహెచ్‌ఆర్ విద్యాసంస్థల అధ్యాపకులు అన్నదానం చేశారు. అలాగే కళాశాలకు చెందిన 150 మంది విద్యార్థులు చక్రవర్తిరెడ్డి పేరిట రుయా బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. అనంతరం మీడియాతో విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఏ.ఉషా మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన వేలాది మంది విద్యార్థులకు విద్యుత్‌తో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేసిన ఘనత తమ చైర్మన్ చక్రవర్తి రెడ్డికే దక్కుతుందని చెప్పారు. తమ విద్యాసంస్థలలో క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించడం మే కాకుండా ఉద్యోగాలకు ఎంపిక కోసం కావలసిన నైపుణ్యాలను కూడా నేర్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తమ విద్యా సంస్థలలో చదువుకున్న వేలాదిమంది విద్యార్థులు దేశ విదేశాలలో ఉద్యోగులుగా స్థిరపడి ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందారన్నారు. ప్రతి ఏటా చైర్మన్ చక్రవర్తిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమా ప్రతి ఏటా చైర్మన్ చక్రవర్తిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు ఏర్పాటు చేస్తుంటామని తెలిపారులు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉషాతో పాటు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## ఘనంగా భక్త కనకదాసు 538వ జయంతి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శనివారం భక్త శ్రేష్ట భక్త కనకదాసు 538వ జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి కొరబకుల సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ సమీపంలోని పూర్ణకుంభం సర్కిల్, ఫ్లైఓవర్ వద్ద గల భక్త కనకదాసు విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం



రుయా ఆసుపత్రి ముందు పేదలకు, కాలి నడకన తిరుమల వెళ్లే శ్రీవారి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి కురుబ కుల సేవా సంఘం నాయకుడు కొల్లె(ఆరేళ్ల) రెడ్డి కుమార్, సంఘం వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు కొల్లే ఇంద్ర కుమార్, మేజారి నాగరాజు, నంజుండప్ప, వలిగట్ల వెంకటరమణ, ఆడిటర్ ఆనంద్, నారాయణబాబు,ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, ఢిల్లీ ప్రసాద్, వెలగపల్లి భాస్కర్, ఆవుల రవీంద్ర పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి, అలాగే పరిసర ప్రాంతాలకు చెంది, పదవ తరగతి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన యువతకు వివిధ కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని శాంతస్ఫూర్తి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తేదీ ఆదివారం స్థానిక తనపల్లి క్రాస్ వద్దగల హోటల్ తాజ్ నందు ఉదయం 10:30 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, పదవతరగతి మార్క్‌లిస్ట్ జిరాక్స్, ఇంటర్మీడియట్ మార్క్ లిస్ట్ జిరాక్స్, రేషన్ కార్డ్ జిరాక్స్, రెండు ఫోటోలు, ఫోన్ నెంబర్ తో అప్లికేషన్ పూర్తి చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగం కోసం అవసరమైన ఇంగ్లీషు ఆ కంపెనీలకు సంబంధించిన నైపుణ్యం (స్కిల్స్) అలాగే కంప్యూటర్ శిక్షణను ఉచితంగా 45 రోజులు శిక్షణ కల్పించి కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగంలో చేర్పిస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 9000469989/8309154991 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## నేడు బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో కార్తీక వనమహోత్సవం

**తిరుపతి సిటీ,మేజర్‌న్యూస్:** తిరుపతి బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనమహోత్సవం నిర్వహిస్తున్నట్లు సమాజ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక కరకంబాడి రోడ్డులోని మంగళం వద్ద గల ఉద్దండ గణపతి వేద పాఠశాల ప్రాంగణంలో జరిగే ఈ కార్తీక వన మహోత్సవంలో శివకేశవ పూజ,కార్తీక పురాణ ప్రవచనం కార్యక్రమంతో పాటు బ్రాహ్మణ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. కార్తిక వన సమారాధన సందర్భంగా బ్రాహ్మణ చిరు వ్యాపారస్తులు స్టాల్స్ ఏర్పాటు చేసి తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారని, అమ్మకాలు కూడా ఉంటాయని చెప్పారు.ఉచిత దంత వైద్య శిబిరం,వైద్య శిబిరం, నిర్వహిస్తున్నామన్నారు. పవిత్రమైన కార్తీక మాసంలో కార్తీక వన సమారాధన చేయడం సమాజంలో బ్రాహ్మణులను అందరినీ ఒకే వేదిక మీదికి చేర్చి ఒకరికి ఒకరు తెలుసుకోవడం తద్వారా సమాజ సేవకు దోహదం చేస్తుందని సంప్రదాయం ప్రకారం తులసి దామోదర పూజ శివ కేశవ పూజ అభిషేకం మొదలైన కార్యక్రమాలలో అందరూ పాల్గొని బ్రాహ్మణ సమాజాభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థుల భద్రతకే ప్రాధాన్యం : డీఎస్పీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** విద్యార్థుల ప్రాణభద్రతకు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని, నిర్లక్ష్యం వహించే వాహన యజమానులు, డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు,సూళ్లూరుపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి అనిల్ కుమార్ .హెచ్చరించారు. ప్రైవేట్‌స్కూల్ యాజ



మాన్యాలు విద్యార్థులను తరలించే వాహనాల సక్రమంగా నిర్వహించాలని నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు తెలియ జేశారు. నాయుడుపేటలోని ఏఎల్‌సిఎం క్రీడా మైదానంలో సూళ్లూరుపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్లో కళాశాలకు సంబంధించిన వాహనాల తనిఖీ నిర్వహించారు. డిఎస్పి చెంచుబాబు విద్యార్థులను తరలించే బస్సులను పరిశీలించారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లో సరిగా ఉన్నాయా లేదా, ఫైర్ సేఫ్టీ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ బాబి, ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత పోలీసుల బాధ్యత

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రజల భద్రత, ప్రజల రక్షణ,పోలీసుల బాధ్యత అని నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు అన్నారు.



నాయుడుపేటలోని కన్వీనష్ సెంటర్‌లో క్రౌడ్ కంట్రోల్ మేనేజ్ మెంట్ పై డివిజన్ పరిధిలోని పోలీసులకు నాయుడుపేట, శ్రీ సిటీ డీస్పీలు చెంచుబాబు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అత్యసర సమయాల్లో ప్రజలను ఎలా నియంత్రించలనే అంశాలపై తిరుపతి ఆర్ఐ వెంకటరమణరెడ్డి పోలీసులకు అవగాహన కలపించారు. క్లిష్ట పరిస్థితులలో జన సమూహాలను ఎలా నిర్వహించాలో, శాంతి భద్రతలను ఎలా కాపాడాలో వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిటీ డీస్పీ సీఐలు బాబి, సంఘామేశ్వరరావు, మురళి కృష్ణ ఎస్ఐలు, ఆదిలక్ష్మి, శ్రీకాంత్, బ్రహ్మనాయుడు, అజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ అభివృద్ధి: దార అంకయ్య

**ఓజిలి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యమవుతుందని కూటమి ప్రభుత్వంతోనే పల్లెలు అభివృద్ధి బాట పట్టాయనికురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య తెలియజేశారు. శనివారం కురుగొండ గ్రామంలోని కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య ఆధ్వర్యంలో 35 లక్షలు రూపాయలతో గ్రామంలోని హరిజనవాడ, గిరిజన కాలనీ, బీసీ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులుతో కలిసి సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అభివృద్ధే మా ఆయుధం.. సంక్షేమమే మా నినాదాం. ఈ రెండింటినీ అమలు చేస్తూ తిరుపతి జిల్లాకి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం వల్ల ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రజాధరణ పొందుతోందని కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం చొరవతో కురుగొండ గ్రామం రూపురేఖలు మారాయని తెలిపారు. దశలవారీగా కురుగొండ గ్రామాన్ని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం తట్ట మట్టి పోసిన దాఖలాలులేవన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ము ఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ , సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారన్నారు. అందులోభాగంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, తారు రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు.సంక్షేమం, అభివృద్ధి, కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం ఆయన తెలియజేశారు.గత ప్రభుత్వంలో పల్లెల్లో కనీసం రోడ్లు కూడా వేయలేక పోయారని, తమ ప్రభుత్వం పల్లెల రహదారులకు మహర్దశ కల్పించిందని తెలిపారు. ప్రజలే నా బలం, బలగమని నేను అందరివాడినన్నారు.

## సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**కుప్పం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని..ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్



ను అమలు చేయడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం జరిగిందని దసగనూరు పంచాయతీ మాజీ ఎంపిటిసి వెంకటాచలం గౌడు పేర్కొన్నారు. కుప్పం మండల పరిధిలోని దాసేగౌనూరు పంచాయతీలో ఉన్న ప్రజలు,కార్యకర్తలు,నాయకులు, విద్యార్థులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్ పరిశ్రమలకు శంకుస్థాపన అందరూ చూసే లాగా ఏర్పాట్లును ఆ పంచాయతీ అధికారులు నాయకులు ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో 7 పరిశ్రమలకు సీఎం చేతుల మీదుగా వర్చువల్‌గా శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుప్పం చరిత్రలో ఇంతవరకు ఎవరూ చేయని అభివృద్ధి కార్యక్రమాలను చేయడంతో పాటు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో శనివారం అమరావతి నుంచి వర్చువల్ విధానంలో కుప్పంలో 7 పరిశ్రమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయడం కుప్పం చరిత్రలో మరచిపోలేని రోజు అన్నారు. హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్వీఎఫ్ సోయా, మదర్ డైరీ, ఇ-రాయస్ ఈవీ, అలీప్ పరిశ్రమలును శంకుస్థాపనలతో కుప్పంలో రూ. 2,203 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయని తద్వారా 22,330 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అశోక్, రామకృష్ణ, శేషగిరి పాల్గొన్నారు.

## ఘనంగా చినబాబు జన్మదిన వేడుకలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ విభాగం అధికార ప్రతినిధి నలపనేని చినబాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ ఆవరణలో ఇంచార్జ్ రవి, జోష్ణ ఆధ్వర్యంలో భారీ కేక్ కోసి పలువురికి పంచిపెట్టారు. అలాగే తిరుపతి, చిత్తూరు జిల్లాలోని పలు మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు చినబాబుకు పుష్పగుచ్చాలు అందించి దుస్సాలవలతో సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చంద్ర, మురళి, ధనంజయ యాదవ్, హరి, లోకేష్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో 21 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక







**కుప్పం, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ వారిచే, పి ఈ ఎస్ హాస్పిటల్ వారి సహకారంతో పి ఈ ఎస్ అర్బన్ హాస్పిటల్ నందు ఉచిత కంటి, మధుమేహం శిబిరం దిగ్విజయంగా నిర్వహించారు.ఈ శిభిరానికి 120 మంది హాజరు అయ్యారు. వారిలో 21 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సకు సిఫార్సు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ వృద్ధాప్యం, పౌష్టిక ఆహారలోపం మరియు అధిక సమయం మొబైల్ వాడటం వల్ల కంటి చూపు లోపించిన వారికి అదేవిధంగా మధుమేహంతో బాధపడుతున్న వారికి వైద్యం చేయించాలనే సదుద్దేశంతో ప్రతి నెల రెండవ శనివారం పిఇఎస్ అర్బన్ సెంటర్ లో క్యాంపు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అవుట్ పేషెంట్ మరియు సిఫార్సు చేయబడ్డ రోగులకు సతీష్ , లక్ష్మీ నారాయణ. హోటల్ చే బోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సెల్వం, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ చరణ్ , డా. కృష్ణమూర్తి, పిఇఎస్ ఆసుపత్రి పిఆర్వో లు పాల్గొన్నారు.